జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్టీ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



సంపుటి 15 సంచిక 267 విశాఖపట్నం | శుక్రవారం 26 మే 2023 | 8 పేజీలు | వెల : 5.00


# నేడే పట్టాల పంపిణీ

## ఆంక్షల వలయంలో అమరావతి..



అమరావతి, : అమరావతి ఆర్-5 జోన్‌లో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి.. ఈనెల 26వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు అధికారులు అహరహం పనులు చేపడుతుంటే మరోవైపు రైతులు ఆందోళనలకు దిగుతున్నారు.. బుధవా రం రైతులకు మద్దతుగా న్యాయవాది జెడా శ్రావణ్‌కుమార్ చేపట్టిన నిరాహార దీక్షను పోలీసులు భగ్నంచేసి ఆయన్ను అరెస్టు చేశారు. దీంతో రైతులు, పోలీసుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం నెలకొం ది.. రాజధాని మాస్టర్ ప్లాన్ ప్రకా రం నిర్దేశించిన ఆర్-5 జోన్‌లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేయటం విరుద్ధమని వాదించారు. ప్రభుత్వం తో చావో రేవో తేల్చుకుంటామని నినాదాలు కూడా చేశారు. దీంతో పోలీసులు అలర్టయ్యా రు. శ్రావణ్‌కుమార్‌ను వ్యక్తిగత పూచీ కత్తుపై విడుదల చేశారు. ఆయన వ్యవస్థీకరించిన జైభీమ్ పార్టీ ఆధ్వర్యం లో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని రైతులకు స్పష్టం చేశారు. ఆందోళనకు దిగితే పోలీసులు కేసులు పెడుతున్నందున సీఎం జగన్ పంపి ణీ చేసే కార్యక్రమం ముగిసేంత వరకు నిరసన గళాలు వినిపించేందుకు రైతులు సమాయత్తమవుతున్నారు. దీంతో పోలీసులు అప్రమత్తమ య్యారు. ముఖ్య మంత్రి పర్యటన ముగిసేంత వరకు ఈనెల 26వ తేదీ సాయంత్రం వరకు అమరావ తిలో ఆంక్షలు అమలు చేయాలని నిర్ణయించారు. ఆర్-5 జోన్‌తో పాటు ఎస్-3లో 50వేల మందికి పైగా ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని పేదలకు ఇళ్ల స్థలాలతో పాటు టిడ్కో ఇళ్లను కూడా ముఖ్యమంత్రి పంపిణీ చేయనున్నారు. వెంకటపాలెం వేదికగా పంపిణీకి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్-5 జోన్‌లో పట్టాల పంపిణీని నిరసిస్తూ ఇప్పటికే కృష్ణాయపాలెం తదితర గ్రామాల్లో రైతులు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. సుప్రీం కోర్టు షరతులతో కూడిన అనుమతులు మంజూరు చేయటంతో ప్రభుత్వం నివేశన స్థలాల వ్యవహారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మరోవైపు ఆర్-5 జోన్ పరిధిలోని 25 లేఅవుట్లలో మెరక, అంతర్గత రహదార్ల పనులను రాత్రిళ్లు సైతం నిర్వహిస్తున్నారు. సీఆర్‌డీఏ అధికారులు ఇక్కడే మకాం వేసి పనులు చేయిస్తున్నారు.. అవసరమైతే విస్తృత బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు భావిస్తున్నారు.. ఎక్కడా అవాంఛనీయ సంఘట నలకు తావులేకుండా అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



## చట్టం, భాష అందరినీ కలుపుకునేలా ఉండాలి: రాష్ట్రపతి

న్యూఢిల్లీ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జార్ఖండ్ హైకోర్టు నూతన భవనాన్ని గురువారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి డివై.చంద్రచూడ్‌కి కృతజ్ఞతలు తెలపడంతోపాటు ఆయనను ప్రశంసించారు. తీర్పులు అందరికీ అర్థమయ్యే భాషల్లోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. చట్టం, భాష అందరినీ కలుపుకునేలా ఉండాలని, దీంతో కేసుకు సంబంధించిన పార్టీలతో పాటు ఆసక్తి కలిగిన పౌరులు న్యాయవ్యవస్థలో భాగస్వాములవుతారని అన్నారు. ఇతర న్యాయమూర్తులు ఇదే విధానాన్ని పాటించాలని అభ్యర్థించారు. కోర్టుల్లో ఇంగ్లీషు ప్రాథమిక భాషగా ఉండటంతో.. చాలామంది ప్రజలు ఆ ప్రక్రియను అర్థం చేసుకోలేకపోతున్నారని అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పులను పలు భారతీయ భాషల్లో ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఈ విధానాన్ని ప్రారంభిస్తూ సుప్రీంకోర్టు విలువైన ముందడుగు వేసిందని అన్నారు. ఇతర న్యాయస్థానాలూ ఈ విధానాన్ని అవలంబిస్తున్నాయని చెప్పారు. జార్ఖండ్ వంటి భాషా వైవిధ్యం ఉన్న రాష్ట్రంలోనూ ఈ విధానం మరింత సులభతరమౌతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక నిర్దిష్ట కేసులో తమకు న్యాయం జరగాలని వచ్చిన ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం న్యాయవ్యవస్థలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని సిజెఐ డివై.చంద్రచూడ్ అన్నారు.

## పార్లమెంట్ కొత్త భవన నిర్మాణం చారిత్రాత్మకం: చంద్రబాబు



అమరావతి: పార్లమెంట్ కొత్త భవనం ప్రారంభోత్సవంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ట్వీట్ చేశారు. కొత్త పార్లమెంట్ భవన నిర్మాణం చరిత్రాత్మకమైందని, చారిత్రాత్మక కట్టడాన్ని నిర్మించడంలో దోహదపడిన ప్రధాని మోదీకి, కేంద్రానికి అభినందనలు తెలుపుతున్నట్లు చంద్రబాబు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. చట్టాల రూపకల్పనకు పార్లమెంటు భవనం వేదిక కావాలని, 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళు పూర్తయ్యే నాటికి పేదలు లేని దేశం కోసం కొత్త పార్లమెంట్ భవనం దిక్సూచి కావాలని చంద్రబాబు అన్నారు. కాగా.. మహానాడు వేదికగా ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుపుతామని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. చంద్రబాబు డిజిటల్ సంతకంతో ప్రతినిధుల సభకు ఆహ్వానాలు అందిస్తామని చంద్రబాబు తెలిపారు. తెలుగుజాతి ఆత్మగౌరవన్ని ప్రపంచానికి ఎన్టీఆర్ చాటి చెప్పారని, రాష్ట్ర, దేశ రాజకీయాల్లో గణాత్మక మార్పులకు ఎన్టీఆర్ నాంది పలికారని చంద్రబాబు వెల్లడించారు. రాజమండ్రి(వేమగిరి) మహానాడులో అన్ని అంశాలపై చర్చలు జరుపుతామన్నారు. రాజకీయ, సాంఘిక, ఆర్థిక, ఆరోగ్య, సంస్థాగత అంశాలపై చర్చిద్దామని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక, అప్రజాస్వామిక విధానాలపై చర్చిస్తామని చంద్రబాబు వెల్లడించారు. మే 28న భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు.

## గ్రూప్-1, 2 ఉద్యోగాల భర్తీకి జగన్ గ్రీన్ సిగ్నల్

అమరావతి: గ్రూప్-1, గ్రూప్-2 ఉగ్యోగార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త అందించింది. త్వరలో గ్రూప్-1, 2 ఉద్యోగాలను భర్తీ చేయనుంది. గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్లకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అతి త్వరలో నోటిఫికేషన్ విడుదల కానుంది. దాదాపు వెయ్యికి పైగా పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది. కాగా బుధవారం ఉదయం ఈ పోస్టుల భర్తీపై అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. సీఎం ఆదేశాల మేరకు ఈ పోస్టుల భర్తీ ప్రక్రియ చురుగ్గా సాగుతోందని అధికారులు వెల్లడించారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల నుంచి ఖాళీల వివరాలు తెప్పించుకున్నామని వెల్లడించారు. నోటిఫికేషన్ జారీకి అవసరమైన కసరత్తు తుదిదశలో ఉందని తెలిపారు.

## ప్రతిపక్షాలపై ప్రధాని పరోక్ష విమర్శలు



న్యూఢిల్లీ : నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవాన్ని బాయ్ కాట్ చేసిన ప్రతిపక్షాలపై ప్రధాని పరోక్షంగా విమర్శలు చేశారు. జపాన్, పపువా న్యూగినియా, ఆస్ట్రేలియా దేశాల పర్యటనను ముగించుకున్న ప్రధాని గురువారం ఉదయం భారత్ చేరుకున్నారు. అనంతరం ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవల సిడ్నీలో జరిగిన ప్రవాస భారతీయుల కమ్యూనిటీ కార్యక్రమం గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికి సుమారు 20,000 మంది హాజరయ్యారని అన్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సహా ఆ దేశ మాజీ ప్రధాని, అధికార, ప్రతిపక్ష ఎంపిలు కూడా ప్రేక్షకుల్లో ఉన్నారని అన్నారు. అధికార, ప్రతిపక్ష నేతలు తమ దేశానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ, వారంతా కలిసికట్టుగా హాజరయ్యారని అన్నారు. వ్యాక్సిన్ల సరఫరాపై కూడా ప్రధాని స్పందించారు. కరోనా సంక్షోభ సమయంలో ప్రధాని ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్లు ఎందుకు పంపిణీ చేస్తున్నారని ప్రతిపక్షాలు ప్రశ్నించాయని అన్నారు. ఇది శాంతికి చిహ్నాలైన బుద్ధుడు, గాంధీ నడయాడిన నేలని, మనం మన శత్రువుల గురించి కూడా ఆలోచిస్తామని అన్నారు. మనం కరుణతో ప్రేరేపితమైన వ్యక్తులమని ప్రధాని పేర్కొన్నారు. .ఈ నెల 28న ప్రధాని మోడీ పార్లమెంటు కొత్త భవనాన్ని ప్రారంభించనున్నారు. పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి దూరంగా ఉండాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. తాము ఈ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు 20 పార్టీలు ప్రకటించిన సంగతి తెలిసిందే. రాష్ట్రపతిని పూర్తిగా విస్మరించి, తానే పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని మోడీ నిర్ణయించడం మన ప్రజాస్వామ్యానికి అవమానకరమే కాకుండా దానిపై దాడి చేయడమే అవుతుందని ప్రతిపక్షాలు ఓ ప్రకటనలో పేర్కొన్నాయి. రాష్ట్రపతి పదవిని కించపరచడానికే ఇటువంటి అమర్యాదకరమైన చర్యకు పాల్పడుతున్నారని, ఇదిరాజ్యాంగ స్ఫూర్తికి భంగకరమని ఆగ్రహం వ్యక్తం చేశాయి.

## ఆ డ్యాన్సర్ వల్లే, వెలుగులోకి రాజదండం

### నిర్మలా సీతారామన్ ఆసక్తికర వ్యాఖ్యలు



దిల్లీ: పార్లమెంట్ కొత్త భవనంలో స్పీకర్ కుర్చీ పక్కన రాజదండం(సెంగోల్) ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రమంత్రి అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే..అసలు దీనిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించడం వెనక ఓ డ్యాన్సర్ ఉన్నారు. ఆమే ప్రముఖ నృత్యకారిణి పద్మా సుబ్రహ్మణ్యం. ఆమె చేసిన ఓ అభ్యర్థన వల్లే 1947 తర్వాత కనుమరుగైన రాజదండం.. ఇప్పుడు పార్లమెంట్‌లో కొలువుతీరబోతోంది. దీనికి సంబంధించిన వివరాలను గురువారం కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మీడియాకు తెలిపారు. 'ఆ చరిత్రాత్మక ఘడియల్లో మద్రాస్ రాష్ట్రం కీలక పాత్ర పోషించింది. అధికార బదిలీకి నిదర్శనంగా ఏం చేద్దామని భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ.. సి. రాజగోపాలాచారిని కోరారు. 8వ శతాబ్దంలో చోళుల కాలంనాటి నుంచి రాజదండం చేతుల మారడం ద్వారా అధి కార మార్పిడి జరుగుతూ వచ్చిన విషయాన్ని రాజాజీ వెల్లడించారు. ఆ విధంగానే బ్రిటిషర్ల నుంచి నెహ్రూ రాజదండాన్ని అందుకున్నారు.


మాస్టర్ కీ TV

Jai B Bhoomi News Channel Limited

CIN NO: U74999TG2018PLC128263

మాస్టర్ కి టీవీ ఛానల్ లో డైరెక్టర్స్ ని ఈ క్రింది విభాగాల నుంచి తీసుకొనబడును

1. ప్రతి కులం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
2. ఒక్కొక్క డిపార్ట్ మెంట్ నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
3. సమస్యల గురించి పోరాడే ఒక్కొక్క సోషల్ విభాగం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
4. మైనార్టీస్, ముస్లిం, క్రిస్టియన్, బుద్ధిస్ట్ మొదలగు వారి నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
5. అభ్యుదయ వాదుల నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
6. ఒక్కొక్క పార్లమెంట్ నుంచి లేక జిల్లా నుంచి ఒక్కొక్క స్టాఫ్ రిపోర్టర్ ని తీసుకొనబడును.
7. మహిళలు & N.G.O ల నుండి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
8. యూత్ సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
9. కార్మిక సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి నాయకులను తీసుకొనబడును.

ఇంకా మీకు తెలిసిన విభాగాలను తెలియపరచగలరు

డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన్, IRS-vrs

చైర్మన్ మాస్టర్‌కీ టీవీ ఛానల్

(జై బి భూమి న్యూస్ ఛానల్ లిమిటెడ్)

## సత్తెనపల్లి పట్టణంలో జనసేన పార్టీ జెండా దిమ్మెను ధ్వంసం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బొర్రా వెంకట అప్పారావు




సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి పట్టణంలో అన్ని అనుమతులు తీసుకొని జనసేన పార్టీ జెండా దిమ్మను అన్ని హంగులతో ఆవిష్కరించనున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు జనసేన పార్టీ జెండా దిమ్మను ధ్వంసం చేయడం జరిగినది. ఒక జనసేన జెండాని ధ్వంసం చేస్తే 100 జనసేన జెండా దిమ్మలను నిర్మించగల శక్తి మా జన సైనికులకు ఉందని చేతనైతే ప్రజాక్షేత్రంలో ఎవరి బల బలాలు తేల్చుకోవాలి తప్ప ఇలాంటి అసమర్థత చర్యలు చేతగాని దద్దమ్మ చర్యలకు పాల్పడడం సరైన విధానం కాదని ఈ దుర్మార్గమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ దుర్ఘటనకు పాల్పడిన వారు ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని కోరుకుంటున్నాను. బొర్రా వెంకట అప్పారావుసత్తెనపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ.

## జిల్లా పార్లమెంటరీ రెడ్డి సాధికారిత సమితి సభ్యులుగా సాడి ముత్యాల రెడ్డి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి మే 25:ప్రియతమ నాయకులు గౌరవనీయులైన మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆదేశాల మేరకు విజయవాడ మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అనగా 22 /5 /2023 రాష్ట్ర మాజీ బీసీ శాఖ మాత్యులు కొల్లి రవీంద్ర గారు ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సాధికారిత సమితి కన్వీనర్ కొండ శంకర్ రెడ్డి గారు సమక్షంలో సాడి ముత్యాల రెడ్డి గారు ప్రమాణం స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కారణమైన భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ కోరాడ రాజబాబు గారికి నా యొక్క ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో గుర్తింపు ఉంటుందని తెలియజేశారు.

## డిప్లొమా ఇన్ జర్నలిజం తరగతుల్లో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రత్యేక ప్రసంగం



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి మే 25: సి.రాఘవాచారి ఏపి మీడియా అకాడమీ ఆధ్వర్యం లో నిర్వహిస్తోన్న "డిప్లొమా ఇన్ జర్నలిజం'' కోర్సు విద్యార్థులతో పాటు, రాష్ట్రం లోని వర్కింగ్ జర్నలిస్టులకు ఆన్ లైన్ అవగాహనా తరగతుల్లో భాగంగా ఈ శనివారం (27-05-23) న రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి ప్రత్యేక ప్రసంగం ఇవ్వనున్నారని ఆ సంస్థ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. "రాష్ట్రాభివృద్ధి లో మీడియా పాత్ర", "పాజిటివ్ రిపోర్టింగ్ మరియు నెగటివ్ రిపోర్టింగ్" అనే అంశాల పై శనివారం ఉదయం 9నుంచి 10 గంటల వరకు సజ్జల రామకృష్ణా రెడ్డి ప్రసంగిస్తారని ఆ ప్రకటన లో చైర్మన్ పేర్కొన్నారు. పత్రికా రంగంలో విశేష అనుభవం కలిగిన సజ్జల రామకృష్ణా రెడ్డి అనుభవాన్ని ప్రసంగ రూపంలో అందించడం గొప్ప అవకాశమని,"డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు ఉదయం 8 నుంచి 9 గంటల వరకు రచయిత, సీనియర్ జర్నలిస్టు గోవిందరాజు చక్రధర్ "వార్తలు - విలువలు" అనే అంశం పై ప్రసంగిస్తారు.

## ఏసుక్రీస్తు విగ్రహ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ మే 25 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలో: తక్కెళ్ళపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన యేసు ప్రభువు విగ్రహ ప్రారంభోత్సవ కార్య క్రమంలో మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య స్థానిక తెదేపా నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రపంచ మానవాళికి ఆదర్శమైన దేవుడని ప్రపంచ శాంతి కోసం పోరాడిన వ్యక్తిని ప్రజల పాపాలను కడుగుటానికి భూమి మీదకి వచ్చిన దేవుడని ఆమె కొనియాడారు

## బాపట్ల జిల్లా బాపట్ల టౌన్ విచ్చేసిన ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ



బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 25: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యులు వైయస్సార్సీపి సీనియర్ నాయకులు ఇనగలూరి మాల్యాద్రి నివాసమునకు విచ్చేసి వారితో కలసి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని వారి నివాసంలో ఆదిత్యాన్ని స్వీకరించడం ఎంతో సంతోషం గా ఉందన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఘన స్వాగతం ఘన సన్మానం తోమంద కృష్ణ మాదిగతో సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఇనగలూరి మాల్యాద్రి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభం నుండి ఏబిసిడి వర్గీకరణ వరకు మీతో కలసి ఉద్యమంలోపనిచేయడం ఎంతో ఆనందదాయకం సంతోష్కారం మరచిన మరుపురాని రోజులు మీరు దేవుని దయవలన మంచి ఆరోగ్యంతోజాతీయ స్థాయిలో ఎన్నో ఉద్యమాలలో పాల్గొని, ఉద్యమాలు చేసి అన్నా మీ ఆశయాలకు అనుగుణంగా దివ్యాంగులకు పూర్తిస్థాయిలో అండగా నిలిచి ప్రజాసంఘాలన్నిటితో సన్నిహితంగా నిరంతరం ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుతున్న మీ పయనం భగవంతుడు ముందుకు సాగించాలని కోరుకుంటూ మంద కృష్ణ మాదిగ అన్న కు కుటుంబ సభ్యులతో కలసి ఘనంగా స్వాగతం తెలియజేస్తూ ఘనంగా సన్మానించుకున్నారు ఈ కార్యక్రమంలో కేర్ మినిస్ట్రీ అధినేత మోపర్తి జాన్ బీసీ బడుగు బలహీన వర్గాల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యద్దనపూడి గ్రామ పరిధిలోని ఎస్సి కాలనీని సందర్శించిన రాష్ట్ర ఎస్సి కమిషన్ సభ్యులు కట్టెపోగు బసవరావు



పల్నాడు జిల్లా . యద్దనపూడి. మే 25 ( ప్రజాపాలన ప్రతినిధి. ): యద్దనపూడి గ్రామంలో ఇటీవల రెండు వర్గాల మధ్య చోటు చేసుకున్న వివాదంలో ఎస్సి కాలనీ వారిపై స్థానిక అగ్రవర్ణాల వారు వివక్ష చూపిస్తున్నారు అనే సమాచారాన్ని ఎస్సి కమిషన్ కి వచ్చిన పిటిషన్ ఆధారంగా తెలుసుకొని ఘటన జరిగిన తీరుపై రాష్ట్ర ఎస్సి కమిషన్ సభ్యులు కట్టెపోగు బసవరావు ఆరా తీశారు. బుధవారం సాయంత్రం అనగా 24-05-2023న యద్దనపూడి గ్రామ ఎస్సి కాలనీలో మున్నంగి వీరయ్య కుటుంబం సభ్యులను మరియు స్థానికులనువిచారించినఅనంతరంబాపట్లజిల్లాఎస్పీవకుల్ జిందాల్ తో ఫోన్ లో మాట్లాడి ఘటనకు దారీ తీసిన పరిస్థితులను వివరించి భయం అపట్లో బ్రతుకుతున్న యద్దనపూడి ఎస్సి కాలనీ డ్డలకు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి గ్రామంలో శాంతిభద్రతల కాపాడి నా జాతి డ్డలకు అండ నిలవాలని కోరారు. అలాగే యద్దనపూడి గ్రామ ఎస్సి కాలనీ లో వివాదం జరిగిన మరుసటిరోజే వివక్షతోకూడినకరెంట్కోతలపై రాష్ట్ర ఎస్సి కమిషన్సభ్యులు ఆగ్రహంవ్యక్తంచేస్తూస్థానికఎలక్ట్రికల్ తో ఫోన్లో మాట్లాడిపద్ధతి మార్చుకోవాలని లేకపోతే సస్పెండ్ చేయాల్సిన వస్తుంది అని హెచ్చరించారు. అనంతరం ఎస్సి కాలనీ నివాసులతో ప్రత్యేకంగా మాట్లాడి ధైర్యంగా ఉండమని మీ తరపున ఎల్లవేళలా ఒక చైర్మన్ మరియు5 సభ్యులతో కూడిన రాష్ట్ర ఎస్సి కమిషన్ అండగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యద్దనపూడి ఎమ్మార్వో వెంకటరెడ్డి ,మార్టూరు సీఐ ఫిరోజ్ ,మార్టూరు ఎస్సై కమలాకర్ , యద్దనపూడి ఏఎస్సై శేష సాయి , ఎస్సి ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోటా సుబ్బు ,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఖండవల్లి లక్ష్మి పుట్టినరోజు వేడుకలు



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:తెలుగు దేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు ఖండవల్లి లక్ష్మి పుట్టినరోజు వేడుకలు గురువారం దివాన్ చెరువు లోని ఆమె నివాసం వద్ద ఘనంగా జరిగాయి. తొలుత పాస్టర్లు ప్రార్ధనలు చేసి ఆశీర్వాదం అంద చేశారు. అనంతరం కేక్ కట్ చేయించారు. తర్వాత ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు కోరుకొండ చిరంజీవి, తాళ్ళూరి బాబు రాజేంద్ర ప్రసాద్,పాము బాబురావు,ఎ.కుమార్ బాబు, దళిత నాయకుడు అజ్జరపు వాసు, స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకుడు డాక్టర్ గుబ్బల రాంబాబు తదితరులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పేద మహిళలకు లక్ష్మి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ ఖండవిల్లి లక్ష్మి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని,ఎస్సీ ఎస్టీ వసతి గృహాల్లోని పదో తరగతి విద్యార్థులకు పరీక్షల ముందు ప్యాడ్, పెన్నులు తదితర వాటిని అంద చేశారని కొనియాడారు. లక్ష్మి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఖండవల్లి లక్ష్మి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా తనను ప్రోత్సహించిన కోరుకొండ చిరంజీవి, తాళ్ళూరి బాబు రాజేంద్ర ప్రసాద్, పాము బాబురావు,తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తురకల నిర్మల,తుల్లి పద్మావతి,సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు హాజరు కావాలని బొట్టుపెట్టి ఆహ్వానం పలికిన తెలుగు మహిళలు



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: ఈ నెల 27, 28 తేదీల్లో జాతీయ రహదారిని ఆనుకుని వేమగిరి సమీపంలోని రత్నా ప్లాస్టిక్ కంపెనీ పక్కన ఉన్న మైదానంలో జరగబోయే తెలుగుదేశం పార్టీ పెద్ద పండుగ మహానాడు సంబంధించి తెలుగుదేశం పార్టీ రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యాలయం ఆదేశాలు, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్ పిలుపు మేరకు స్థానిక తిలక్ రోడ్డులోని రాజమహేంద్రవరం సిటీ టీడీపీ కార్యాలయం దగ్గర నుంచి స్థానిక మహిళలకు బొట్టు పెట్టి మహానాడు కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానం పలికారు. ఇంటింటికీ తిరిగి ప్రతి మహిళలకు నుదిటిన బొట్టు పెట్టి సాదరణంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మాలే విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ దఫా మహానాడు కనీవినీ ఎరుగని రీతిలో చరిత్రలో నిలిచిపోయే విధంగా జరుగుతుందన్నారు. నగర పరిధిలో ఉన్న 42 డివిజన్లలోని ప్రతి మహిళను కలిసి బొట్టు పెట్టి మహానాడుకు హాజరుకావాలని ఆహ్వానం పలుకుతున్నామన్నారు. నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ మాట్లాడుతూ తమ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న మహానాడుకు అత్యంత ప్రాధాన్యత సంచరించుకోనుందన్నారు. లక్షలాదిగా హాజరై మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అంగన్ వాడీ కమిటీ అధికార ప్రతినిధి కప్పల వెలుగు కుమారి మాట్లాడుతూ రాష్ట్రానికి దశ... దిశ నిర్దేశించిన నాయకులు రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారంటే అది కేవలం గతంలో ఎన్టీ రామారావు కాగా... ఇప్పుడు చంద్రబాబు నాయుడని అన్నారు. ఎన్టీఆర్ వారిని స్మరించుకుంటూ మహానాడు కార్యక్రమాన్ని రాజమహేంద్రవరంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ద్వారా పార్వతి సుందరి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తురకల నిర్మల, రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ ఉపాధ్యక్షురాలు కాకర్ల సుజనా చౌదరి, కార్యనిర్వాహక కార్యదర్శి మీసాల నాగమణి, నిడదవోలు మహిళ కమిటీ అధ్యక్షురాలు నందూరి పుష్పావతి, తెలుగు మహిళలు దొంగ నాగమణి, బర్ల గిరిజ, కానేటి కృపామణి, తుల్లి పద్మ, కర్ణం లక్ష్మీ నాయుడు, బోణం ఈశ్వరి, పాడి లలిత, వెంకటలక్ష్మి, కల్పన, మోతా నాగలక్ష్మి, కంటిపూడి రాజేంద్రప్రసాద్ ప్రసాద్, మిస్కా జోగినాయుడు, చొప్పర్ల భద్రం, మేరి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత లేకుండా క్లీన్ అండ్ గ్రీన్ అవార్డు దక్కించుకున్న ఆనందపురం పంచాయతీ కుప్ప రామలక్ష్మి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి మే 25 :ఆనందపురం గ్రామపంచాయతీ ఎస్సీ బీసీ కాలనీలో చాలా దారుణమైన పరిస్థితి సైడ్ కాలవలు సిసి రోడ్లు సరిగా లేక వాటర్ రోడ్లమీద చెరువు లాగా కనిపిస్తున్న దృశ్యం ఈ పంచాయతీలో పారిశుద్ధ కార్మికులు ఉన్నారా లేదా తెలియడం లేదు పంచాయతీ సర్పంచ్ గారు గానీ ఎంపీటీసీలు గానీ ఎవరూ పట్టించుకోవడం లేదు గెలిచిన వార్డ్ నెంబర్లు కూడా ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ఆనందపురం గ్రామపంచాయతీకి బెస్ట్ పరిశుభ్రత క్లీన్ అండ్ గ్రీన్ అవార్డు కూడా వచ్చింది మరి అవార్డు ఎలా ఇచ్చారు అనేది ఇచ్చిన వాళ్లకే తెలియాలి కుళాయిలు ఇరిగిపోయి వాటర్ అంతా పోతున్న గాని పట్టించుకోవడం లేదు ఎన్నిసార్లు సోషల్ మీడియా ద్వారా కంప్లైంట్ రూపంలో చెప్పిన గాని పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఆనందపురం గ్రామపంచాయతీ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు సెక్రెటరీ గారు గ్రామంలో ఉన్న సమస్యలను వెళ్లి పరిశీలించి పరిష్కరిస్తారని కోరుకుంటున్నాం ఇట్లు కుప్ప రామలక్ష్మి జనసేన పార్టీ ఆనందపురం మండలం అభివృద్ధి అంటే అవార్డుల్లో కాదు పనిచేసి చూపించడం నాయకత్వం అంటే నగరాల్లో సంచరించకుండా పర్యవేక్షించకుండా తీసుకోవడం కాదు పార్టీ ఏదైనా పనిచేస్తే గౌరవించడం మా జనసేన కున్న గొప్ప సంస్కారం కానీ ఇటువంటి అభివృద్ధి లేకుండానే బెస్ట్ పరిశుభ్రత క్లీన్ అండ్ గ్రీన్ అవార్డు వచ్చిందని ఎలా మీరు చెప్పుకుంటారని ఉన్న నాయకులందరినీ ప్రశ్నిస్తున్నాను పనిచేయండి దాని నుండి మీ యొక్క కీర్తిని పెంపొందించుకోండి

## తెలుగు టైపింగ్ లో సత్తా చాటిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే ఆర్కే





మంగళగిరి, ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రస్థాయిలో తెలుగు హయ్యర్ టైపింగ్ లో సత్తా చాటిన మంగళగిరి నగరానికి చెందిన బిట్రా రష్మి అనే విద్యార్థిని ఇంటికి ఎమ్మెల్యే ఆర్కే స్వయంగా వెళ్లి దుశ్యాలువతో సత్కరించి అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని రష్మీకి రూ. 10 వేలు రూపాయలు పారితోసకం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ విద్యలోనూ , క్రీడల్లోనూ విద్యార్థులు మంగళగిరి పేరు ను దేశ, అంతర్జాతీయ వ్యాప్తంగా చాటడం అభినందనీయమన్నారు. బిట్ర రష్మీ ని ప్రోత్సహించిన మాధవి టైప్ ఇనిస్ట్యూట్ నిర్వహకులు మురళి గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో తెలుగు, ఇంగ్లీషు షార్ట్ హ్యాండ్లో కూడా ప్రతిభ కనపరచాలని ఆకాంక్షించారు. ఎంసెట్లో మంచి ర్యాంకు సాధించినట్లయితే తదుపరి విద్యకు అండగా ఉంటానని ఎమ్మెల్యే ఆర్కె ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. విద్యార్థిని ప్రతిభ బాహ్య ప్రపంచానికి తెలియచెప్పిన జర్నలిస్ట్ ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి పన్ను వసూళ్లు కని నీళ్ళు శూన్యం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి మే 25:విశాఖపట్టణం జిల్లా ఆనందపురం మండలం గంభీరం పంచాయితీ నందు కలింగుల కోలనిలో విధీ కొళాయి పన్ను వసూళ్లు చేస్తున్నారు కని కొళాయిల్లో అయితే నీరు రాని వైనం బోర్లు కొట్టి వాటర్ ట్యాంకు పెడతారని మూడేళ్లు గడిచిన ఇప్పటివరకు దానిపై కన్నీటి చూసింది కూడా లేదు ఎండాకాలం బోర్లలో ఉన్న మీరు కూడా అంతంత మాత్రమే ఇకనైనా ప్రజల కోసం కొంత ఆలోచించి వీధి కొళాయిలు బాగు చేసి మంచినీటిని అందిస్తారని కాలనీ వాస్తవ్యులు విన్నవించుకున్నారు

## నూతన వధూవరులు వరులను ఆశీర్వదించిన ఎ మ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



నందిగామ మే 25 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలోని మధిర రోడ్డులో గల ఆర్‌ఎస్ గార్డెన్స్ నందు మాదు గుల కిరణ్ వివా హ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగ న్మోహన్రావు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వ దించారు ఈ కార్యక్రమంలో పలువు రు వైసీపీ నాయ కులు స్థానిక ప్రజలు అతిధులు భా రీగా హాజరైనారు

## 325 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట మే 25 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణం లోని మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో గత 325 రోజులుగా పేదలకు ఆహారా న్ని అందించే గొప్ప ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ చేప స్థాపించిన అన్న క్యాంటీన్ ను పట్టణంలో కొనసాగి స్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురు వారం అన్నా క్యాంటీన్లో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజ గోపాల్ అన్న ప్రసాదం ఏర్పాటు చేశారుఈ అన్నదాన కార్యక్రమాన్ని మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభించారుఈ కార్యక్రమంలో నా యకులు కొర్రకూటి సైదులు, పొట్ట బత్తిన గంగాధర్, అయిల పోగు వెంకటేశ్వరరావు, సురా సతీష్, కుం భ.కోటి, మానుకొండ శ్రీనివాసరావు, సర్వేపల్లి శ్రీని వాసులు, ప్రసాద్, తాళ్లూరి గోపి మరియు ఎస్ఎల్టి స్టాప్ బాల, పూర్ణ, నరి,సబ్బు పాల్గొన్నారు.

## 50 శాతం సబ్సిడీతో జీలుగ విత్తనాలు రైతు భరోసా కేంద్రం నందు పంపిణీ విఏఏ మస్తాన్



నందిగామ మే 25 ప్రజాపాలన ప్రతినిధి: మండలప రిధి లోని కేత వీరునిపాడు గ్రామంలో గల రైతు భ రో సా కేంద్ర (ఆర్ బి కే) నందు పచ్చిరొట్ట ఎరువులు ఐన జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీతో పంపిణీ చేయ డానికి సిద్ధంగా ఉన్నట్టు వి ఏ ఏ మస్తాన్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. పది కిలోల ఖరీదు 790 ఉండగా 50 శాతం సబ్సిడీతో 395 రూపాయలకు అందజేస్తున్న ట్లు ఆయన తెలిపారు ఈ అవకాశాన్ని రైతులు సద్వి నియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు

## మహానాడు విజయవంతం చేయాలని జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో కార్ల ర్యాలీ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట 25: కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గలలో మహానాడు విజయవంతం చేయాలని కార్లు ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీల్లో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కాకినాడ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కార్ల ర్యాలీ చేసుకుంటూ నియోజవర్గ ఇన్చార్జిలు ముఖ్య నాయకులను కలిసి మహానాడుకు బయలుదేరి రావాలని కోరడం జరుగుతుందని అన్నారు. తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన యోగ పురుషుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు గారికి శత జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రతి తెలుగువాడు ఘనమైన నివాళి అర్పించాలని కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు సాయి తేజ, పోతుల మోహనరావు, మంగ రౌతు రామకృష్ణ, జీడిమణి బాబు, కన్నబాబు, అడపా భరత్ బాబు, నీలం శ్రీను, బుర్రి సత్తిబాబు, తూము కుమార్, మండపాక అప్పన్న దొర, రేఖ బుల్లి రాజు, బొల్లం రెడ్డి రామకృష్ణ, వెలిశెట్టి శ్రీను, భోది రెడ్ల సుబ్బారావు, ఎస్. బాబు, నేదురి గణేష్ రాయి సాయి, సాంబత్తుల చంద్రశేఖర్, నాగం వెంకటపతి, మండిగ గంగాధర్, గోవింద నాయుడు, కోండ్రుతు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక పరిపుష్టి: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నాయని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 1 వ డివిజన్ 4 వ వార్డు సచివాలయ పరిధిలో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఉద్ధంటి సునీతతో కలిసి ఆయన పాల్గొన్నారు. వెంకటేశ్వర నగర్లో విస్తృతంగా పర్యటించి 324 గడపలను సందర్శించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అర్హులకు అవగాహన కల్పిస్తూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంతకం చేసిన కరపత్రాలను అందజేశారు. నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబానికి కావలసిన కనీస సదుపాయాలన్నింటినీ ఈ ప్రభుత్వం సమకూర్చడం జరిగిందని మల్లాది విష్ణు తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు జరిగేలా, మెరుగైన జీవన ప్రమాణాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి గ్రీవెన్స్ స్వీకరించారు. వేసవి దృష్ట్యా తాగునీటి విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా.. చివరి గడప వరకు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. దెబ్బతిన్న రహదారికి ప్యాచ్ వర్కులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అలాగే ఎక్కడా లోఓల్టేజీ సమస్యలు రాకుండా చూడాలని విద్యుత్ సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఈ(ఇంజనీరింగ్) గురునాథం, డీఈ(యూజీడీ %ఢ% వాటర్ సప్లై) రామకృష్ణ, సీడీఓ జగదీశ్వరి, 29వ డివిజన్ కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, నాయకులు ఉద్ధంటి సురేష్, కొండా మహేశ్వర్ రెడ్డి, బండి వేణు, కనకరావు, మండాది వెంకట్రావు, నాగరాజు, కొలకలేటి రమణి, భాగ్యలక్ష్మి, వై.శ్రీనివాస్, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 50వేలకోట్లు దాటిన హెచ్ డిఎఫ్ సి పెన్షన్ యొక్క అసెట్స్ అండర్ మేనేజ్మెంట్



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి మే 25: హెచ్ డిఎఫ్ సి పెన్షన్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్, నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్పీఎస్) లో భాగంగా పని చేస్తున్న అత్యంత వేగంగా దిగ్గజ పెన్షన్ ఫండ్ మేనేజర్ మే 15, 2023 నాటికి తన ఆధ్వర్యంలో అసెట్స్ అండర్ మేనేజ్మెంట్ (ఏయూఎం) నిధుల విషయంలో రూ.50వేల కోట్ల మైలురాయిని అధిగమించింది. 2023లో ప్రారంభించినప్పటి నుంచి, హెచ్ డిఎఫ్ సి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి పూర్తి సబ్సిడి తన కంపెనీ, అత్యంత వేగంతో అభివృద్ధి సాధించింది (కింది టేబుల్ చూడండి.) 33 నెలల కాలంలో ఏయూ ఎం పరిమాణం 400 శాతం పెరిగి, జూలై 2020లో సాధించి పదివేల కోట్ల నుంచి భారీగా వృద్ధి సాధించింది. ఈ మైలురాయిని అందుకోవడంపై మాట్లాడుతూ, హెచ్ డి ఎఫ్ సి పెన్షన్ సంస్థకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అయిన శ్రీరామ్ అయ్యర్, "ఇది మాకు చాలా గర్వకారణమైన సమయం. రూ.50వేల కోట్లు ఏయూఎం మైలురాయిని దాటినందుకు మేము సంతోషిస్తున్నాము, అలాగే ఇది మా బలమైన ఉనికిని ధృవీకరిస్తుంది. మేము ఈ సంవత్సరం పది (10) సంవత్సరాల వ్యాపారాన్ని పూర్తి చేసుకుంటూ ఉండడంతో, ఈ విజయం మరింత ముఖ్యమైనది. ఈ మైలురాయి మా గౌరవనీయమైన చందాదారులు మా సంస్థపై ఉంచిన నమ్మకానికి ప్రతిబింబం. మా సబ్స్క్రైబర్లు, కార్పొరేట్ పార్టనర్స్, పాయింట్స్ ఆఫ్ ప్రెజెన్స్ (పీఓపీలు) మరియు డిస్ట్రిబ్యూటర్స్ మాపై చూపిన విశ్వాసం, నమ్మకానికి మరియు కంపెనీని సంవత్సరాలుగా ఎదగడానికి సహకరించినందుకు మేము వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. మా ఏయూఎం స్థాయి థ్రెషోల్డ్ రూ. 50,000 కోట్లు కావడంతో, మా సబ్స్క్రైబర్ కోసం ప్రభావిత ఫండ్ మేనేజ్మెంట్ ఛార్జెస్ మరింత తగ్గుతాయి, దీనితో ప్రొడక్ట్ మరింత అందుబాటులో లభిస్తుంది. ఎక్కువ మంది భారతీయులు ఈ ఉత్పత్తిని ఎంపిక చేసుకుంటారని, తద్వారా వారి బంగారు సంవత్సరాలను సురక్షితంగా ఉంచుకుంటారని ఆశిస్తున్నాను," అని అన్నారు.

## అవరోధాలు కల్పించే కొద్దీ ప్రజా ఉ ద్యమంలో మహానాడు విజయవంతం అవుతుంది: ముద్దరబోయిన




నూజివీడు: అవరోధాలు కల్పించే కొద్దీ ప్రజా ఉద్యమంలో తెలుగుదేశం మహానాడు విజయవంతం అవుతుందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాన్ని వైఫల్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డదారులు తొక్కుతుందన్నారు. మహానాడు కార్యక్రమానికి కార్యకర్తలను తరలి వెళ్లకుండా ఆర్టీసీ బస్సులను ఇవ్వకూడ దంటూ మౌఖిక ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఫలితంగా ప్రవేట్ కార్యక్రమాలకు బస్సులను ఇస్తామంటూ ప్రకటనలు చేస్తున్న ఆర్టీసీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి మాత్రం బస్సులను ఇవ్వడానికి వీలుపడదని పేర్కొనడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు పన్నిన ప్రభుత్వ వైఫల్యాలు వల్ల ఇబ్బంది పడ్డ ప్రజానికం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కు అండగా నిలుస్తారని, ఇందుకు ఉదాహరణ చంద్రబాబు నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రలకు జనం ప్రభంజనం అవ్వడమే నిదర్శనం అన్నారు. ఇదే రీతిన మహానాడుకు సైతం రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు స్వచ్ఛందంగా తరలివస్తారని, రావాలి అన్నారు. అదేవిధంగా నూజివీడు నియోజకవర్గం నుండి మహానాడుకు తరలి వెళ్లేందుకు సకల చర్యలు చేపడుతున్నట్లు ముద్దరబోయిన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి తలపంటి రాజశేఖర్, కొత్త ఈదర గ్రామ సర్పంచ్ బెక్కం రాజగోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజి మోటార్ భారతదేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటించింది

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి మే 25:ఎంజి మోటార్ ఇండియా ఈరోజు తన ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైనజడ్ ఎస్ ఇవి భారతదేశంలో 10,000 విక్రయాల మార్కును అధిగమించిందని ప్రకటించింది. ప్రారంభించినప్పటి నుండి-ఎంజడ్ఎస్ఈవి భారతదేశపు మొట్టమొదటి స్వచ్ఛమైన-ఎలక్ట్రిక్ ఇంటర్నెట్ ఎస్ మ,ఎస్యూవి భారతదేశంలోని ఈవి ఔత్సాహికులలో ప్రముఖ గ్రీన్-ప్లేట్‌గా మారింది. సరికొత్త జడ్ ఎస్ ఈవి 25 ఎవై 2023వరుసగా 23,38,000 మరియు 27,29,800 ధరలతో 2 వేరియంట్‌లలో (ఎక్సైట్ %ఢ%ఎక్స్‌క్లూజివ్) అందుబాటులో ఉంది.జడ్ ఎస్ఈవి 6 ఛార్జింగ్ ఎంపికలతో వస్తుందిడిసి సూపర్-ఫాస్ట్ ఛార్జర్‌లు, ఎసి ఫాస్ట్ ఛార్జర్‌లు, ఎంజి డీలర్‌షిప్‌లలో ఎసి ఫాస్ట్ ఛార్జర్, జడ్ ఎస్ ఈవితో పోర్టబుల్ ఛార్జర్, 24%శ%7 ఆర్ ఎఎస్ - మొబైల్ ఛార్జింగ్ సపోర్ట్ కోసం,ఎంజి ఛార్జ్ ఇనిషియేటివ్,ఇండియా ద్వారా మొట్టమొదటి చొరవ,ఈవి ఛార్జింగ్ మౌలికసదుపాయాలను బలోపేతం చేయడానికి భారతదేశం అంతటా కమ్యూనిటీ :ఎఎస్ ఐఎల్ డిమెరుగైన సేఫ్టీ ఇంటెగ్రిటీ లెవెల్, ఐపి69ఫుకెపా: బెటర్ డస్ట్ %ఢ%వాటర్ రెసిస్టెన్స్ రేటింగ్ %ఢ% యుఎల్2580: సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌కు అనుగుణంగా ఉండే అతిపెద్ద ఇన్-సెగ్మెంట్ 50.అధునాతన టెక్నాలజీ బ్యాటరీతో వస్తుంది. ఇది 176పిఎస్ యొక్క అత్యుత్తమ పవర్‌ను అందించే కొత్త శక్తివంతమైన మోటార్‌తో అమర్చబడింది మరియు కేవలం 8.5 సెకన్లలో 0 నుండి 100 కిమీ/గం వేగాన్ని అందుకుంటుంది. ఫ్లాగ్‌షిప్ ఎలక్ట్రిక్ "ఎస్యూవి ప్రిస్మాటిక్ సెల్ బ్యాటరీతో, ఇది మెరుగైన శ్రేణి మరియు లైఫ్ ను అందించే అధిక శక్తి సాంద్రతను కలిగి ఉంటుంది.

## తెలుగుదేశం పార్టీ మహానాడు కుకొవ్వూరు లో ట్రూ మెన్ కమిటీ సమావేశం



కొవ్వూరు ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు లిటరరీ క్లబ్ రాజమహేంద్రవరం లో 27,28,న జరిగే మహానాడు గురించి త్రిపరిత్రీ మీటింగ్ టూ మెన్ కమిటీ అధ్యక్షతన జరిగింది, పరిశీలకునిగా గొర్రెలశ్రీధర్,మూడు మండలముల పార్టీ ప్రెసిడెంట్లు,పాల్గొన్నారు, కొవ్వూరు నియోజకవర్గము నుండి సుమారు25000 మంది వస్తారని అంచనాలు వేస్తున్నారు,ఈకార్యక్రమానికి జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి,కాంటమణి రామకృష్ణ,కొవ్వూరు మండల ప్రెసిడెంట్ వట్టికూటి వెంకటేశ్వరరావు,సురపనేని చిన్ని,నాడెడ్ల శ్రీరామ్,తాళ్లపూడి మండలం నుండి నామన పరమేస్,పోట్టురు సిద్దు,గోరిజాల సురేష్ పాల్గొని మహానాడు సభను విజయవంతం చేయాలని తెలిపారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శుక్రవారం 26, మే 2023

# అన్నా హజారే మౌనంలో రహస్యం?

ఢిల్లీలో ఓ మహిళపై అత్యాచారం జరిగితే దేశం అట్టుడికి పోయింది. ప్రభుత్వం మారేంత వరకు ఉద్యమం నిద్ర పోలేదు. దేశంలో అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే అనే ఒక సామాన్యుడుఉద్యమించినప్పుడు ఈ దేశానికి మరో మహాత్మాగాంధీ లభించాడని ఉప్పొంగిపోయింది. ఇప్పుడు ఆయనెందుకో మౌనంగా ఉన్నారు.అంతర్జాతీయ పోటీల్లో బంగారు పతకాలు సాధించి ప్రధానితో టీ తాగుతూ ముచ్చట్లు చెప్పిన విజేతలు తమపై బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపిస్తున్నారు. ఆయనపై చర్య తీసుకోవాలని దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళన చేస్తున్నారు. కానీ మీడియా కదలడంలేదు.. దేశ మూ కదలడం లేదు. అన్నా హజారే ఉద్యమ సమయంలో పూనకం వచ్చినట్టు ఊగిపోయిన మీడియా ఇప్పుడు మౌనంగా ఎందుకున్నది?ఈ అంశంపై ఈ మధ్య ఒక ఆసక్తికరమైన వీడియో కనిపించింది. సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఒక లెక్చరర్ ఈ అంశాన్ని ఆసక్తికరంగా వివరించారు. 'వాళ్లు సామాన్య మ హిళలు కాదు, ఈ దేశ ప్రతిష్ఠను నిలిపిన క్రీడాకారులు. అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధించినందుకు ప్రధాని స్వయంగా ఆ మహిళలతో ముచ్చటించారు. ఒక్కొక్కరి టేబుల్ వద్దకు వెళ్లి ప్రత్యేకంగా మాట్లాడారు. మీరు దేశానికి గర్వకారణమని ప్రశంసించారు. దీనికి మీడియాలో మంచి ప్రచారం దక్కింది. అలాంటి మహిళలు ఢిల్లీలో ఆందోళన చేస్తున్నా దేశానికి పట్టడం లేదు. మీడియాలో ప్రాధాన్యం లభించడం లేదు. ఆ మ హిళలు చేసిన ఆరోపణల్లో నిజానిజాల గురించి నేను మాట్లాడటం లేదు. లైంగిక వేధింపులు జరిగాయని వారు ఆరోపించినప్పుడు విచారణ జరిపించాలి. కానీ వారు రోడ్డు మీద ఆందోళన చేస్తు న్నా ప్రభుత్వం మౌనంగా ఎందుకుంటోంది? అంతర్జాతీయ క్రీడల్లో బంగారు పతకాలు సాధిం చి ప్రధానితో ముచ్చటించిన వారి పరిస్థితే ఇలా ఉం టే, ఇక సామాన్య మహిళలు తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేయగలరా?'అని ప్రశ్నించింది.కాబోయే సివిల్ సర్వీసెస్ అభ్యర్థులు సైతం 'మరీ ఇంత అన్యాయమా?' అని విస్తుపోయారు. 'అందరూ ఇంత మౌనంగా ఉండటం ఎందుకో తెలుసా? అని తిరిగి ప్రశ్నించింది. ఎవరూ చెప్పలేకపోయారు. అప్పుడు ఆ లెక్చరరే దానికి సమాధానం చెప్తూ 'నిజానికి ఆందోళనలు ప్రజలు చేయరు. ప్రతిపక్షాలు చేస్తాయి. ఆ విషయాన్ని బట్టి ప్రజల మద్దతు లభిస్తుంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఢిల్లీలో జరిగిన లైంగికదాడిపై ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా ఆందోళన జరిగింది. ఆ ఆందోళన బీజేపీ నాయకత్వంలో జరిగింది. ఇప్పుడు ఢిల్లీలో ఆ మహిళలు ఆందోళ న చేస్తున్నా రాజకీయపక్షాల నుంచి సరైన స్పంద న లేదు. కాంగ్రెస్‌కు కనీసం ప్రధాన ప్రతిపక్షం హోదా కూడా లేదు. కాంగ్రెస్ బలమైన ప్రధాన ప్రతిపక్షంగా ఉండి ఉంటే ఢిల్లీలో మహిళల ఉద్య మం ఇలా ఉండేది కాదు.' అని ప్రధాన ప్రతిపక్షం బలహీనంగా ఉండటం దేశానికి ఎంత ప్రమాదమో ఆమె తన ఉ పన్యాసంలో వివరించారు.అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ బీజేపీ పాలకులు నియంతృత్వంతో వ్యవహరిస్తున్నా దేశ వ్యాప్త ఉద్యమం చేసే స్థితిలో కాంగ్రెస్ లేదు. ఇక ప్రాంతీయ పార్టీల ప్రభావం ఆయా రాష్ట్రాలకే పరిమితం. కాంగ్రెస్ హయంలో దేశవ్యాప్తంగా అంత పెద్ద ఉద్యమం చేసిన అన్నా హజారే ఇప్పుడు మౌన దీక్షలోనే ఉన్నారు. ఢిల్లీలో దేశాన్ని కదిలించిన ఉద్యమం తర్వాత కేంద్రంలో ప్రభుత్వం మారింది. ఆ తర్వాత సికింద్రాబాద్ ఆనంద్ టాకీస్ ఎదురుగా ఉన్న కాలేజీ గ్రౌండ్‌లో అన్నా హజారే సమావేశం అని తెలిసి వెళ్తే ఆశ్చర్యం వేసింది. మీడియాతో కలిపి 150 మంది లేరు. అన్నా ఉద్యమ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ ఎన్టీఆర్ భవన్ నుంచి పంజాగుట్ట వరకు పెద్ద పెద్ద జాతీయ పతాకాలతో అవినీతికి వ్యతిరేకంగా ర్యా లీలు చేసింది. కేంద్రంలో ప్రభుత్వం మారింది. రాష్ట్రంలో మారింది. అన్నాను పట్టించుకున్నవారు లేరు. అప్పుడనిపించింది ఢిల్లీలో జరిగిన ఉద్యమం అన్నా హజారే ఉద్యమం కాదు. బీజేపీ ఉద్యమం అని. చివరికి మీడియా కూడా ఆయనను పట్టించుకోలేదు. అన్నా ఉద్యమం పుణ్యమా? అని కేంద్రం లో కాంగ్రెస్ అడ్రస్ లేకుండాపోయింది. బీజేపీ అధికారంలోకి వచ్చింది. పూనమ్ పాండే అనే ఓ మహిళ ఉద్యమ సమయంలో అన్నాకు మద్దతని చెప్పి నగ్నంగా ప్రదర్శన చేసింది. బోలెడు ప్రచా రం ఆ తర్వాత కొన్ని బీ గ్రేడ్ సినిమాల్లో ఆమెకు నటించే అవకాశం వచ్చింది. మోడల్‌గా కూడా కొన్ని అవకాశాలు వచ్చాయి. ఆమెకు అన్నా మీదా గానీ, ఉద్యమం మీద గానీ గౌరవం లేదు. కేవలం తన ప్రదర్శన ద్వారా ప్రచారం పొంది అవకాశాలు దక్కించుకోవాలనే ప్రయత్నం తప్ప మరేమీ లేదు.అన్నా హజారే కోరిన 'జన్ లోక్‌పాల్' ఊసే లేదు. కేంద్రం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నది.అప్రకటిత, అత్యవసర పరిస్థితి అమలు చేస్తున్నది. అయినా అన్నా హజారే పేరు ఎక్కడా వినిపించలేదు. ఆయన ఏం చేస్తున్నారా? అని గూగుల్‌లో సెర్చ్ చేస్తే దేశవ్యాప్తంగా మళ్లీ ఉద్యమం చేయనున్నట్టు రెండేండ్ల కిందట అన్నా హజారే చేసిన ప్రకటన కనిపించింది. అన్నా హజారే ఇప్పుడు ముగిసిన అధ్యాయం. ఎందుకంటే ఇప్పుడు బీజేపీ ప్రతిపక్షంలో లేదు, అధికార పక్షంలో ఉన్నది. కాంగ్రెస్‌కేమో ఉద్యమించే పరిస్థితి లేదు. అన్నా హజారేను నమ్మి ఆ రోజుల్లో ఉద్యమాల్లో పాల్గొన్న ప్రజాసంఘాలు సైతం మౌనంగానే ఉన్నాయి.

# అంబేద్కర్ మార్గమే రాజ్యాధికార ఎజెండా



కర్ణాటక ఎన్నికల పోరాటంలో కాంగ్రెస్ విజయభేరి మోగించటం వెనుక దళిత మైనార్టీల ఐక్యతా శక్తి బలంగా ఉంది. దక్షిణ భారత దేశంలో విస్తృతమవ్వాలని ప్రయత్నించిన బి.జె.పి. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ వంటి హిందూ మతోన్మాద రాజకీయ శక్తులకు బలమైన విఘాతం జరిగింది. దీనికి కారణం భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించి విశ్వహిందూ పరిషత్తు, ఆర్.ఎస్.ఎస్. మోడీని అధిగమించి రాజ్యం చేస్తున్నాయా అన్నంత బలంగా మతోన్మాద కార్యక్రమాలు భారతదేశంలో సామాజిక, సాంస్కృతిక, సాంకేతిక విద్య రంగాలలో విజృంభించటం డా॥బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగానికి వెన్నుపోటు పొడుస్తున్నారన్న సంకేతం ప్రజలకు అందినది. ఇకపోతే ఇప్పుడు కర్ణాటకలో కాంగ్రెస్ 135 స్థానాలలో ఘన విజయం సాధించింది. బి.జె.పి. 66 స్థానాలకే పరిమితం అయ్యింది. జె.డి.యస్.కి 19 స్థానాలే వచ్చాయి. 4 స్థానాలు ఇతరులకు వచ్చాయి. దీన్ని బట్టి స్వయాన ప్రధానమంత్రి కర్ణాటకలో విస్తృతమైన ర్యాలీలు, రోడ్‌షోలు చేసి ప్రచారం చేసినా ప్రజలు పట్టించుకోలేదు అనే విషయం అర్థం అవుతుంది. నిజానికి దక్షిణ భారత దేశం లౌకిక వాదానికి పెట్టని కోట. ప్రజాస్వామిక, లౌకిక సామ్యవాద భావాలపై బి.జె.పి. నిరంతరం గొడ్డలివేటు వేస్తూ వస్తుంది. నిజానికి దక్షిణ భారతదేశంలో ద్రావిడ భాషలైన తెలుగు, తమిళం, మళయాళం, కన్నడ భాషలు స్వతంత్ర ప్రతిపత్తి కలిగినవి. ఇవి సంస్కృతేతరమైన భాషలు. ద్రవిడ భాషలే కాక దక్షిణాదివారి సంస్కృతి వీరి జీవన విధానం. వీరి ఆహార, ఆహార్య పద్ధతులు హిందూ సంస్కృతికి భిన్నమైనవి. దక్షిణ భారతదేశంలో ఎన్నో సామాజిక, సాంస్కృతిక, రాజకీయ ఉద్యమాలు జరిగాయి. ముఖ్యంగా పెరియార్ రామస్వామి నాయకర్ రూపొందించిన డి.ఎం.కె. పార్టీ ద్వారా ఉత్తర భారత సామ్రాజ్యాధిపత్యాన్ని ఎదురించటం ఆచరణ బద్ధంగా జరిగింది. ఇటు దళిత ఉద్యమాలు, కమ్యూనిస్టు ఉద్యమాలు కూడా సామాజిక చైతన్యాన్ని ప్రజలలో కలిగిస్తున్నాయి. అయితే బి.జె.పి. ప్రభుత్వం వచ్చాక ఈ దక్షిణ భారతదేశంపై హిందూ సామ్రాజ్యవాద భావ జాలాన్ని, హిందీ భాషాధిపత్య భావ జాలాన్ని రుద్దాలని చూస్తున్నారు. అది కూడా దక్షిణాది వారు కనిపెట్టారు. ముఖ్యంగా భారత, భాగవత, రామాయణ కథల ప్రభావం బి.జె.పి. పరిపాలనా విధానంలో ఉంది. అందుకే వాళ్ళు అనేక రాష్ట్రాలలో గెలిచిన ప్రభుత్వాలని చీల్చి ఒక గ్రూపును తమతో కలుపుకొని, ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్నారు. దానికి మహారాష్ట్ర తాజా ఉదాహరణ. శివసేనను చీల్చారు. ఉత్తమ్ థాకరే ప్రభుత్వాన్ని కూల్చారు. బి.జె.పి. అండతో మరొకరిని ఎక్కించారు. మణిపూర్‌లో ఈనాడు రగులుతున్న విధ్వంసానికి కూడా బి.జె.పి.యే కారణం. 2017లో బి.జె.పి తొలిసారిగా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈశాన్య ప్రాంతమైన మణిపూర్‌లో ఆధిపత్యం వహించేందుకు ప్రయత్నం చేస్తూనే ఉంది. 60 మంది సభ్యుల మణిపూర్ అసెంబ్లీలో కేవలం 21 మందే ఎమ్మెల్యేలు బి.జె.పి.కి ఉన్నారు. కాంగ్రెస్‌కి 28 మంది సభ్యులు ఉన్నారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ఎలాగోలా పీఠం ఎక్కారు. మణిపూర్‌లో హింసాకాండ కొనసాగడానికి కారణం గిరిజనుల హక్కులను, రిజర్వేషన్లను కాలరాయడానికి బి.జె.పి.చేస్తున్న దుర్వ్యూహమే. ఇక దక్షిణాదికి వస్తే దక్షిణ భారతదేశం ఏ ఉత్తర భారతీయ ప్రధానికీ అర్థం కాలేదు. నిజానికి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బి.జె.పి. ప్రాంతీయ నాయకులను ఎవర్నీ మాట్లాడనీయలేదు. బి.జె.పి మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న యాడ్యురప్ప కూడా ఎక్కడా నోరు విప్పలేకపోయాడు. ముఖ్యమంత్రిగా ఉన్న బొమ్మాయికి ఉనికే లేదు. నరేంద్ర మోడీ, అమిత్‌షా 120 మంది బి.జె.పి. కేంద్ర నాయకులు కర్ణాటక మీద పడ్డారు. కర్ణాటక సంస్కృతిని, దేశీయతని, భాషని ధ్వంసం చేయాలని చూశారు. కానీ కాంగ్రెస్ ఎంతో కొంత లౌకిక సామాజిక శక్తులను కలుపుకొని వెళ్ళగలిగింది. అది కాంగ్రెస్‌లో రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా వచ్చిన ఒక మార్పు. రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా చాలా నేర్చుకున్నాడు. ముఖ్యంగా యువకులు, స్త్రీలు, నిరుద్యోగులు ఎంతో జీవన సంక్షోభంలో ఉన్నట్టు అర్థమైంది ఆయనకు, ఆయన సహచరులకు అర్థమైంది. నిజానికి వీరు ప్రవేశపెట్టిన పంచ సూత్రాలు గెలుపుకి ఎంతో కొంత పని చేశాయి. గృహజ్యోతి యోజన్ పథకం అనేది ఇప్పుడు చాలా ముఖ్యం ఎందుకంటే ప్రతి ఇంట్లో టి.వి., సెల్‌ఫోన్, కుక్కర్, కరెంటు స్టవ్ ఉ ంటున్నాయి. ఈ సందర్భంలో ప్రతీ ఇంటికి 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంటు ఇవ్వడం మిడిల్ క్లాసు వారికి, లో మిడిల్ క్లాసు వారికి వెసులుబాటు కలుగుతుంది. ఇక గృహలక్ష్మి యోజన పథకం రెండవ పథకం వల్ల ఇంటి పెద్దగా ఉన్న ప్రతీ మహిళకు 2000 ఆర్థిక సహాయం దొరుకుతుంది. దాని వల్ల కోటి యాభై లక్షల మంది స్త్రీలకు వెసులుబాటు దొరుకుతుంది. అమ్మ భాగ్యం అనే మూడవ పథకం ద్వారా బిలో పావర్టీలో ఉన్న వారికి 10 కిలోల ఉచిత బియ్యం ఇస్తాము అని వాగ్ధానం చేశారు. ఇకపోతే యువనిధి అనే నాల్గవ పథకం ద్వారా డిగ్రీ చదివిన నిరుద్యోగులకు 3000/- డిప్లమా చేసిన వారికి 1500/- నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించారు. ఇక మరి ముఖ్యమైన పథకం ఆర్.టి.సి. బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఇది అన్ని రాష్ట్రాలలో అమలు జరగాల్సిన అవసరం కనబడుతోంది. నిజానికి ఈ పథకాల ప్రభావం ప్రజల మీద బలంగా పడింది. అయితే భూమి పంపకం, ఉద్యోగ కల్పన, ఆరోగ్య రక్షణ, మాతా శిశు సంక్షేమం అస్పృశ్యత నివారణ వంటి వాటి పట్ల కాంగ్రెస్ ఇంకా సరైన నిర్ణయానికి రాలేకపోతుంది. నిజానికి భారత దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కూటమి బి.జె.పి.ని ఎదురించాలంటే తప్పక భూమి పంపకం, ఉద్యోగ వసతి కల్పన, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయడం, ప్రాథమిక వైద్యశాలలు, ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం వంటి పథకాలను విస్తృతం చేయాల్సిన అవసరం ఉంది. డా.బి.ఆర్.అంబేద్కర్ చెప్పినట్లు కుల నిర్మూలనా సమాజం ఏర్పడుతున్న ఈ సమయంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ గారు అమలు జరుపుతున్నట్లు కులాంతర మతాంతర వివాహులందరికీ 10,00,000 (పది లక్షలు) ఎక్స్‌గ్రేషియా, గృహ వసతి, ఉద్యోగ వసతి కల్పించాల్సిన చారిత్రక అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ గానీ ఇతర లౌకిక వాద పార్టీలు గానీ ఈ సామాజిక పరిణామమును గుర్తించకపోతే ఈ పార్టీలు విజయ కేతనం ఎగుర వేయలేవు. ఈ విషయంలో కేరళ ముఖ్యమంత్రి విజయన్ గారు ముందున్నారు. కులాంతర వివాహితులకు ఉద్యోగ వసతి, జీవన భృతి, రక్షణ కేంద్రాలు కూడా నిర్మించారు. ముఖ్యంగా అమ్ ఆద్మీ పార్టీ కేజ్రివాల్ అమలు జరుపుతున్న విద్యుత్తు, నీరు వంటివి ప్రజలకు సక్రమంగా అందించుటయే గాక కార్మికులకు ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటు చేశారు. వలస కూలీలు పెరుగుతున్న ఈ సందర్భంలో కార్మికులకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయటమనేది చాలా సముచితమైన నిర్ణయం. తెలంగాణ ముఖ్యమంత్రి కె.సీ.ఆర్. గారు ప్రవేశపెట్టిన దళితబంధు పథకం ద్వారా దళితులకు న్యూ ఇండస్ట్రీ పాలసీలో ప్రవేశం దొరుకుతుంది. దళితులు అర్బనైజ్ అవ్వడానికి ఎక్కు అవకాశం ఉంది. అంబేద్కర్ ఆనాడు ప్రవేశపెట్టిన ల్యాండ్ పర్చేజింగ్ స్కీం కూడా దళితులకు చాలా ఉపయోగం ఈ పథకాన్ని అన్ని రాష్ట్రాలలో అమలు జరపాల్సిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నాడు, నేడు, అమ్మ ఒడి పథకాల ద్వారా విద్యా వ్యవస్థ పునరుజ్జీవనమవుతుంది. ఈ పథకాలు కూడా భారతదేశ వ్యాప్తంగా అమలు జరగాల్సిన అవసరం ఉంది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మద్యపాన నిషేధాన్ని పట్టుదలలో అమలు జరుపుతూ, క్షీర విప్లవాన్ని ఉత్తేజం చేశారు. ఇకపోతే మమతా బెనర్జీ పారిశ్రామిక విప్లవానికి ద్వారాలు తెరిచింది. స్త్రీలు, దళితులు రాబోయే కాలాలలో అన్ని రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా రావాల్సిన అవసరం ఉంది. మద్యపానం విజృంభించుట వల్ల భర్తలు ఎక్కువగా విడోలు ఎక్కువవుతున్నారు. అందువల్ల విడోస్ పరిరక్షణ పథకాలు పెరగాల్సిన అవసరం ఉంది. అంతే కాకుండా బి.జె.పి. ప్రభుత్వం వయోజన విద్య మీద, ఉపాధి పథకం మీద గొడ్డలి వేటు వేసింది. నిరుద్యోగుల సంఖ్య విపరీతంగా పెరుగుతుంది. వలస కూలీలు రాష్ట్రాలను దేశాలను పట్టుకొని వెళుతున్నారు. వారికి ఏ ప్రాంతాలలోను షెల్టర్సు లేవు ఉచిత వాహన సదుపాయం లేదు. ముంబాయి, కొల్‌కత్తా, బెంగుళూరు, హైదరాబాద్ వంటి పెద్ద పెద్ద నగరాలు దుర్భాగ్యమైన స్థితిలో వలస కూలీలు అంతులేని (స్లమ్ ఏరియా) మురికి వాడలలో జీవిస్తున్నారు. ఏ పార్టీ కూడా వీరి పునరావాసానికి పథకాలు రూపొందించలేకపోతుంది. ఇప్పుడు మోడీ ప్రభుత్వం విధ్వంసం చేసిన రంగాలన్నింటిని అందరూ కలిసి పునరుజ్జీవనం చేసుకోవాల్సిన రాజకీయ పోరాట సందర్భం ముందుకు వచ్చింది. రాజకీయాలలో భారత రాజ్యాంగం రూపొందించిన అంబేద్కర్ ఆలోచనలలోని "ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయడం" అనే అంశం ఈనాడు చాలా ముఖ్యం.ఏ అదానీకో, అంబానీకో ఏ పార్టీలు, ఏ ప్రభుత్వాలు లొంగిపోయినా దేశం తాకట్టులోనికి వెళుతుంది. ఇప్పటికే 75% దేశం తాకట్టులో ఉంది. దేశంలోని ప్రధాన మౌలిక వనరులన్నీ ఇతర దేశాల తాకట్టు లోకి వెళుతున్నాయి. దిగుమతులు పెరుగుతున్నాయి. ఎగుమతులు తగ్గుతున్నాయి. ప్రధానంగా భారత దేశం మేధో సంపద, యువశక్తి ఇతర దేశాలకు పరుగులిడుతున్నాయి. వీరందరినీ మన దేశంలోనే సాంస్కృతిక, సాంకేతిక, శాస్త్రజ్ఞాన, పర్యావరణ పరిరక్షణ రంగాలలో పని కల్పించి, నిల్పుకోగలిగితే ప్రపంచంలోనే ఆర్థిక అభివృద్ధిలో మన దేశం ముందుంటుంది.దేశంలో రాజనీతిజ్ఞత పెరగాలి రాజకీయ నాయకులు నీతిమంతులయితే ప్రజలలో నైతిక శక్తి పెరుగుతుంది. కొందరు కార్పోరేటు శక్తులకు కొందరు ఎన్‌జీవోలకు అమ్ముడుపోయి రాజకీయాలు నడిపితే భారతదేశానికి స్వతంత్ర ప్రతిపత్తి స్వీయ వ్యక్తిత్వం విస్తృతి కాదు. డా॥బి.ఆర్.అంబేద్కర్ హిందూ కుల సమాజానికి ప్రత్యామ్నాయంగా కుల నిర్మూలనా సమాజాన్ని ప్రభోధించారు. ఆ వైపు రాబోయే రాజకీయ ప్రణాళికల్లో ప్రధాన అంశం కావాలి. అంబేద్కర్ భారతదేశ పారిశ్రామిక రంగాన్ని, సోషలిస్టు విధానంలో నడపాలి అన్నారు. అంబేద్కర్ మత స్వేచ్ఛ, వ్యక్తి స్వేచ్ఛ సామాజిక సమన్వయం, స్త్రీ ఆత్మ గౌరవం యువశక్తి వినియోగం దేశానికి ముఖ్యం అన్నారు. అందుకే కర్ణాటకలో జరిగిన ఈ ఎన్నికల విజయం నుండి కాంగ్రెస్, మిత్ర పక్షాలు, బహుజన రాజకీయ పక్షాలు అంబేద్కర్ సిద్ధాంతాలతో సమన్వయం అయి రాబోయే 2024 ఎన్నికలకు ప్రత్యామ్నాయ రాజకీయ పోరాటానికి సన్నద్ధం కావాల్సిన చారిత్రక సందర్భం ఇది. ఆ చైతన్యంతో నడుద్దాం....



**డా॥ కత్తి పద్మారావు**
**దళిత ఉద్యమ నేత**
**పొన్నూరు, 9849741695.**

# చెల్లని బతుకు



ప్రజాస్వామ్యంలో సామాన్యుడి
బతుకు చెల్లని నోటయింది
మండే ఎండలో చెమట చిందుతూ
వారాంతాన ఇచ్చి పెద్ద నోటు చెల్లదని
ఏలే వాళ్ళు ఇచ్చిన తాకీదు చూసి

"ఈ వారానికి నేనెట్టా బతికేదీ
నా వాళ్ళ కడుపులనెలా ఓదార్చేది
పని వదిలి నోటెలా మార్చేది
"రద్దన్న పెద్దన్నకేం తెలుసు" చీమ బాధ

చెవుల్లో సీసాలు పోసుకున్న తరువాత
ప్రజాస్వామ్యానికేసిన ముసుగు తెరల్లో
చేరాక
కళ్ళు మూసుకున్న పిల్లులై కూచున్నాక
ప్రజల ఘోషేమిటో పాలక మాటేమిటో
వారి ఆదేశాల కత్తులపై నడకేమిటో
తెలిసేదెలా?

ఓటు నాడు నోటు మాట తప్ప
నోరెత్తనివ్వని జనాన్ని నిలిపి నపుడు

రాజ్యాంగంలో రాసుకున్న
ప్రజాస్వామ్యం శవమైంది
ఇప్పుడు జనం ఘోషకూ పాలక భాషకూ
బంధం తెగి ప్రజలది చెల్లని బతుకైంది
తెగిన బంధం కుట్టేదారం పట్టనంత
వరకూ
కొత్తగా హత్యకు గురయ్యే నోట్లేమి ఉ
ంటాయి?

**- ఉన్నం వెంకటేశ్వర్లు,**

## కుల సంఘాల నాయకుల్లారా ఏకంకండి: పులి ప్రసాద్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.జగ్గంపేట ప్రభుత్వ కార్యాలయాలలో కుల సంఘాలను అవమానిస్తున్నారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులి ప్రసాద్ అన్నారు ఏదో ఒక కుల సంఘం వారు మీటింగ్ లు ఏర్పాటు చేసుకోవడం కోసం డొనేషన్లు చేసుకుంటున్నారు ఒక రాజకీయ పార్టీ కైనా ఫండింగ్ లేకపోతే ఏ పార్టీ నడవదు పార్టీ అధికారంలో ఉన్న వాళ్ళకి కోట్లలో డొనేషన్ ఇస్తారు అధికారంలో లేని ప్రతిపక్ష పార్టీలకి లక్షల్లో ఇస్తారు చిన్న పార్టీలకు వేలలో ఇస్తారు ఫండింగ్ లేకుండా ఏ పార్టీ నాయకుడైన వాళ్ల ఇళ్లల్లోవి ఖర్చు పెట్టారు అలాగే కుల సంఘాలకు వాళ్ల స్తొమతను బట్టి ఇస్తుంటారు అటువంటిది కుల సంఘాల నాయకులను అవమానకరముగా ఆఫీసుల వద్ద నోటీసులు అంటించడం ప్రభుత్వం ఏమైనా జీవో ఇచ్చినదా కావాలని కుల సంఘాలను అధికారులు అవమానిస్తున్నారు అధికారులు ఎవరి దగ్గర లంచం తీసుకోకుండా నిజాయితీగా ఉద్యోగాలు చేస్తున్నారా ఒక్కసారి అధికారులు ఇళ్లపై సిబిఐ దాడులు జరిపిస్తే ఏ అధికారి ఎంత నిజాయితీగా పని చేస్తున్నాడు తెలుతుంది మీకు ఇష్టమైతే డొనేషన్ ఇవ్వాలి లేకపోతే మానేయాలి అంతేగాని కుల సంఘాలను అవమానిస్తూ బోర్డులు పెట్టడాన్ని చూస్తే కుల సంఘాలను అవమానించినట్లే కుల సంఘాల నాయకుల్లారా పరువులు తీసుకోకుండా ఐక్యతగా కలిసికట్టుగా ఉండలని ఏ కార్యాలయముల వద్ద బోర్డులు పెట్టారో ముందుగా ఆ కార్యాలయంలోనే ఏసీబీ దాడులు చేయించడానికి సిద్ధం కావాలని పులి ప్రసాద్ కోరినారు

## 'మహానాడు'ను విజయవంతం చేయాలి

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు.**



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మే 25. (ప్రజాపాలన ప్రతినిధి.): ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఈనెల 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరం దగ్గర వేమగిరిలో నిర్వహించనున్న మహానాడు-2023కు నరసరావుపేట నియోజకవర్గం నుంచి టీడీపీ నాయకులు,కార్యకర్తలు,ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు.రొంపిచర్ల మండలం కర్లకుంట గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో డా.చదలవాడ పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామ టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ రెండు రోజుల పాటు నిర్వహించే మహానాడులో 27న జరిగే సభలో 25వేల మంది పార్టీ ప్రతినిధులు, 28న జరిగే బహిరంగ సభకు ప్రజలు లక్షలాదిగా హాజరు కానున్నారని,ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు.నియోజకవర్గం నుంచి అంచనాలను మించి ప్రజలు హాజరయ్యే విధంగా ప్రతి నాయకుడు,కార్యకర్త చర్యలు చేపట్టాలన్నారు.వైసీపీ పాలనలో ఏ ఒక్క వర్గానికి మేలు చేకూరలేదని,ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సద్ధంగా ఉండాలని డా.చదలవాడ అన్నారు.నాలుగేళ్లలో రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని,అవినీతి పేరుకుపోయిందని,జగన్‌రెడ్డి బటన్‌లు నొక్కినా లబ్ధిదారుల ఖాతాల్లోకి సొమ్ములు చేరడం లేదని పేర్కొన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు ఎప్పటిప్పుడు వివరించే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలన్నారు.రాష్ట్ర భవిష్యత్,భావితరాలను కాపాడగలిగేది చంద్రబాబు నాయకత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లవల్లి పరిశ్రమ వాడలో భూములు కోల్పోయిన రైతులకు మద్దతుగా జనసైనికులు




బాపులపాడు, మే 25, ప్రజాపాలన ప్రతినిధి: బాపులపాడు మండలంలోని మల్లవల్లి పరిశ్రమ వాడలో భూములు కోల్పోయిన రైతులకు మద్దతుగా ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాతపూర్వక హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేదనీ భీష్మించుకుని కూర్చున్నారు. నూజివీడు, ఆగిరిపల్లి, బాపులపాడు, పెదపాడు, దెందులూరు, విజయవాడ ప్రాంతాల్లోని 124 మంది రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ మల్లవల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో వద్ద మండుటెండలో రైతులకు మద్దతుగా జనసేన నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండ్రెడ్డి రవి, జిల్లా సంయుక్త కార్యదర్శి చిమట రవి వర్మ, నూజివీడు, చాట్రాయి, బాపులపాడు మండలాల అధ్యక్షులు యరంసెట్టి రాము, ఆరేపల్లి కృష్ణ, వడ్డే శివ నాగేశ్వరావు, నూజివీడు టౌన్ నాయకులు మమ్మలనేని సునీల్ కుమార్, రైతు నాయకులు దొనవల్లి వెంకట్రావు, మహిళ రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలో 60 గ్రామాల్లో చేపట్టిన రెండో దశ రీ సర్వే కార్యక్రమం వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు



మచిలీపట్నం కలెక్టరేట్ మే 25 ప్రజాపాలన :జిల్లాలో 60 గ్రామాల్లో చేపట్టిన రెండో దశ రీ సర్వే కార్యక్రమం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం మంగళగిరి నుండి భూపరిపాలన ముఖ్య కమిషనర్ జిల్లా కలెక్టర్లతోవీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ సర్వే కార్యక్రమం, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని వారి చాంబర్ నుండి సంయుక్త కలెక్టర్అపరాజిత సింగ్, సర్వే భూ రికార్డుల ఏడి గోపాల్ రాజా తో కలిసి పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండవ దశ రీ సర్వే కార్యక్రమం 13 మండలాల్లోని 60గ్రామాలలో చేపట్టగా అందులో ఇప్పటివరకు 52 గ్రామాల్లోని 95,972 ఎకరాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పనులుపూర్తి అయ్యాయన్నారు. ఇంకా8 గ్రామాల్లో 8,494 ఎకరాల్లో జరగాల్సి ఉందన్నారు.అలాగే 34 గ్రామాల్లోని 59,511 ఎకరాల్లో గ్రౌండ్ వ్యాలిడేషన్ పూర్తయిందని, మిగిలిన గ్రామాల్లోపురోగతిలో ఉందన్నారు.డిఎస్ఆర్ పనులు 14 గ్రామాల్లో పూర్తికాగా 20 గ్రామాల్లో పురోగతిలో ఉందన్నారు.గ్రామ సర్వేయర్ ఒక ఓఆర్ఎస్ఐ తీసుకుని విఆర్ఓ తో కలిసి గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్ కలిపిఒకేసారి రీ సర్వే పూర్తి చేయాలన్నారు. తదుపరి భూ హక్కుదారులకు 9(2) నోటీసులను జారీ చేసి వారిఆమోదం తీసుకొని నిర్ణీత కాలంలో డేటా ఎంట్రీలు గ్రామ సర్వే లాగిన్ లో నమోదు చేయాలన్నారు.అనంతరం విఆర్ఓ, తహసిల్దార్, ఆర్డీవో లాగిన్ లో నుంచి ఆ వివరాలు సంయుక్త కలెక్టర్ లాగిన్ కుపంపాలన్నారు.తాజా డి ఎల్ ఆర్ నిబంధనల ప్రకారం అన్ని రకాల సవరణలు, మార్పులు గ్రామ సర్వేయర్ లాగిన్‌లోనే చేయాలన్నారు. లేదంటే ఆ తదుపరి సంయుక్త కలెక్టర్ లాగిన్ లో చేయవలసి ఉంటుందన్నారు.డిఎల్ఆర్ తయారయ్యాక తహసిల్దార్ కు అక్కడి నుంచి ఆర్డిఓ ద్వారా సంయుక్త కలెక్టర్ కుపంపాలన్నారు.రీ సర్వే పనుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా చేయాలని ఇందులో పూర్తి బాధ్యత గ్రామసర్వేయర్లు, వీఆర్వోలదేనని స్పష్టం చేశారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వచ్చిన అర్జీలనుక్షుణ్ణంగా అధ్యయనం చేసి సానుకూలంగా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా మరల వస్తున్న అర్జీల పట్ల,అసంతృప్తితో ఉన్న అర్జీదారుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్జీదారుల్లో అసంతృప్తి తగ్గించేందుకుకృషి చేయాలన్నారు.ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించి ఆర్ ఓ ఆర్, భూముల కబ్జా, భూముల ఆక్రమణ వంటి అంశాలపట్ల తక్షణమే స్పందించి బాధితులను ఆదుకోవాల్సి ఉంటుందన్నారు.అసైన్మెంట్ కమిటీల ద్వారా పేదలకు పట్టా భూములు పంపిణీ కోసం వెంటనే చర్యలుచేపట్టాలన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి సారధులు వాలంటీర్లు ఎమ్మెల్యే కొలుసు పార్ధసారథి కితాబు



పెనమలూరు, ప్రజా పాలన ప్రతినిధి, మే 25 : రాష్ట్ర అభివృద్ధికి వారధులుగా వాలంటీర్లు సేవలందిస్తున్నారని పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి కితాబిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వాలంటీర్లకు వందనం కార్యక్రమం ఉయ్యూరు పట్టణంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు కొలుసు పార్థసారథి మాట్లాడుతూ దేశంలోనే 30 లక్షల మంది పేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చెందుతుందన్నారు .రాష్ట్ర దశ దిశను మార్చి అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ అభివృద్ధిలో ప్రధాన వారదులుగా సారధులుగా వాలంటీర్లు నిలుస్తున్నారని వారికి ప్రతి ఒక్కరు వందనం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు .రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిలో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని వారి సేవలు అభినందనీయమన్నారు దీనిలో భాగంగానే వాలంటీర్ల సేవలను గుర్తించిన ప్రభుత్వం విస్తృత సేవలు విలువైన సేవలు అందించిన వాలంటీర్లను గుర్తించి సముచిత స్థానాన్ని ఇస్తూ ఘనంగా సన్మానిస్తున్నామని వివరించారు .ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు వలంటీర్ల సేవలను గుర్తించక పోగా అవాకుల చావాకుల పేరుతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రానున్న కాలంలో వారికి వాలంటీర్లతో పాటు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు అనుచిత వ్యాఖ్యలు విరమించుకోవాలని లేకుంటే రానున్న కాలంలో తగిన మూల్యం తప్పదన్నారు. అనంతరం ఉయ్యూరు తో పాటు మండలంలోని 11 గ్రామాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్న వాలంటీర్లను పేరుపేరునా ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఉయ్యూరు నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ నాని ఉయ్యూరు మండల పరిషత్ అధ్యక్షురాలు చీలి కల్పన, గండిగుంట సర్పంచ్ గెత్తం అనుపమ, పెదబాబు సర్పంచ్ త్రిపురం లక్ష్మి, కలవపాముల గ్రామ సర్పంచ్ పోనుగుమాటి బాలస్వామి, ఉయ్యూరు మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ దాసే, ఉయ్యూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ సోలె సురేష్ బాబు, నగర పంచాయతీ ఒకటో వార్డు కౌన్సిలర్ గుంజా సుధాకర్, ఉయ్యూరు నగర కమిషనర్ పాయసం వెంకటేశ్వరావు, తాసిల్దార్ మస్తాన్ రావు, ఎంపీడీవో ఉమాదేవి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తో పాటు గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేద వాడు బాగుపడితే ఓర్వ లేనితత్వం చంద్రబాబుది

**నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 25 ( ప్రజాపాలన ప్రతినిధి ) పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు ఏపీ అగ్రికల్చర్ మిషన్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి మాట్లాడుతూ సామాన్య ప్రజల అభీష్టం మేరకు ఏర్పడిన ప్రభుత్వం మా జగనన్న ప్రభుత్వం, ఇచ్చిన మాట ప్రకారం ఫిషింగ్ హార్బర్, మచిలీపట్నం, బందరు పోర్టుల నిర్మాణం వేగవంతం, మెడికల్ కళాశాల కూడా త్వరలోనే పూర్తి చేస్తాం.నామమాత్రపు అభివృద్ధికి నిదర్శనం తెలుగుదేశం.కరోనా సమయంలో పేద ప్రజల సంరక్షణ కోసం అహర్నిశలు శ్రమించి ఏకైక ముఖ్యమంత్రి మన జగన్ మోహన రెడ్డి అని అన్నారు.మళ్ళీ ఎన్నికలో వైసీపీ పార్టీ విజయం ఖాయం అని అన్నారు.కేవలం ఒక నెలకు 1800 కోట్ల రూపాయలు నిధులు పెన్షన్ కోసం ఖర్చు పెడుతున్నాం పేద వాడి సొంత ఇంటి కలను నిజం చేసిన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి . డ్వాక్రా రుణమాఫీ రైతు రుణమాఫీతో చంద్రబాబు ప్రజలను మోసం చేశాడని అన్నారు ప్రజలకు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు రాష్ట్రంలో ప్రజల సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు జగనన్న కాలనీలో 30 లక్షల పట్టాలను మంజూరు చేసి ఇల్లు నిర్మిస్తున్నామని ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఇల్లు నిర్మాణం చేపడుతున్నామని విశాలమైన 3 అడుగుల రోడ్లు ఇచ్చి పేద ప్రజలను ఆదుకుంటున్నామని అన్నారు పేద ప్రజలు అంటే చంద్రబాబు గిట్టదని డబ్బున్న వారికే విలువనిస్తాడని అన్నారు లక్షాధికారుల నివాసాలు ఉండాలని ఉద్దేశంతో పేదలకు ఇచ్చే పట్టాలను సైతం కోర్టుకు వెళ్లి ఆ దిన ఘనత చంద్రబాబుకే దక్కిందని అన్నారు పేదవానికి అండగా ఉండే ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఏ. అనీఫ్ మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## అంతర్జాతీయ కరాటే పోటీల్లో నూజివీడు విద్యార్థుల ప్రతిభ




నూజివీడు, మే 25, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు చైతన్య విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు నేపాల్ లో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ కనపరిచి బంగారు పథకాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచి బంగారు పతకాలు సాధించిన ఆదర్శ బాబు, శివ శ్రీకర్, శివ అభిషేక్ అనే విద్యార్థులను గురువారం పట్టణ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి పట్టణ సీఐ ఎంవీవీఎస్ఎన్ మూర్తి అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వివిధ రకాలైన క్రీడాల పట్ల ఆసక్తి చూపుతూ ప్రతిభ కనపరచాలన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించి, విద్యాసంస్థలలో తగిన శిక్షణ అందించాలన్నారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు నేటి విద్యార్థి లోకానికి ఆదర్శనీయమన్నారు. చైతన్య విద్యాసంస్థల ఏజీఎం మురళీకృష్ణ, ఆరై నరేంద్ర, ప్రిన్సిపల్ రామ్మోహన్ ఆచారి లు గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించి అన్నివేళలా ప్రోత్సహిస్తామన్నారు.

## నూజివీడులో పారిశుధ్యం పై సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నూజివీడు, మే 25, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణం ధర్మ అప్పారావు కళాశాల వద్ద, అదే రోడ్డులో రైతు బజారు సమీపంలో చెత్తాచెదారం డ్రైనేజీలను తక్షణమే పరిశుభ్రం చేయాలని సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర అధికారులను ఆదేశించారు. పట్టణంలోని రోడ్లను గురువారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. డ్రైనేజీ దాటి దుకాణం దారులు ఆక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. పూడుకుపోయిన డ్రైనేజీలను పరిశుభ్రం చేయాలన్నారు. స్వచ్ఛ పట్టణం కోసం అందరం నడుం బిగించాలని సూచించారు. మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ మాట్లాడుతూ డ్రైనేజీల శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా ముందడుగు వేయవలసిన అవసరం ఉందని అన్నారు. అందుకు స్పందించిన సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర మాట్లాడుతూ పరిశుభ్రత, ప్రజారోగ్యం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఉన్నతాధికారులకు దీని పరిష్కారానికి నివేదికలు పంపిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పధకాలపట్ల ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరగాలి-కలెక్టర్

మచిలీపట్నం మే 25 ప్రజాపాలన :జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ ఏఏ అంశాల్లో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారోవిశ్లేషించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా అధికారులకు సూచించారు. ప్రభుత్వపథకాల పట్ల ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా పటిష్టవంతంగా అమలు చేయలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి గురువారం జిల్లాకలెక్టర్లతో అమరావతి సచివాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి విద్య,వైద్యం, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టరేట్ నుండివీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్ జిల్లా ప్రగతి వివరించారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమం క్రింద 1902 కాల్ సెంటర్ల వచ్చిన గ్రీవెన్సుకుసంబంధించి జిల్లాకు చెందినవి 582 గ్రీవెన్సు రాగా వాటిలో 296 గ్రీవెన్సు పరిష్కరించగా,మిగత గ్రీవెన్సులు పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వచ్చినగ్రీవెన్సులో ఎక్కువుగా వివిధ పథకాల క్రింద చెల్లింపులు ఆలస్యం కావడం, వరకట్నంవేధింపులు, పోలీసులపై ఫిర్యాదులు, మోసాలు వంటి సమస్యలపై ఎక్కువుగా వస్తున్నట్లుసిఎస్కు వివరించారు. యే యే అంశాల్లో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారో విశ్లేసించాలనికలెక్టర్ జిల్లా అధికారులకు సూచించారు. రీ ఓపెన్ అర్జీలు ఎందుకు వస్తున్నాయి,తీసుకున్న చర్యలు నివేదించాలన్నారు.జిల్లా జనాభా 16.95 లక్షలు కాగా నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ సంబంధించి 78శాతం సర్వే పూర్తి అయిందని, సర్వే పూర్తి అయిన వారికి హెల్త్ ఐడిలు జనరేట్ చేయడంజరిగిందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలుకు సంబంధించి జిల్లాలో గ్రామాల్లో వైద్య సేవలు అందించే క్రమంలో హైపర్ టెన్షన్, డయాబెటిక్, ఈ రెండు ఉన్న వారిని గుర్తించి వారికితగిన వైద్యం అందించుటకు మే నెల లక్ష్య సాధనకు సంబంధించి 39,216 మందిహైపర్ టెన్షన్ గల వారికి వైద్య పరీక్షలు చేసే లక్ష్యంతో 35,175 మందికి వైద్య పరీక్షలునిర్వహించినట్లు తెలిపారు. 26,518 మంది డయాబెటిక్ గల వారికి వైద్య పరీక్షలునిర్వహించే లక్ష్యంతో 23,159 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు విసిలో కలెక్టర్ తెలిపారు.వైయస్ఆర్ కంటి వెలుగు పథకం క్రింద 60 సం. దాటిన అవ్వా తాతలకు కంటిపరీక్షలు నిర్వహణకు సంబంధించి జిల్లాలో గుర్తించిన 2,12,697 మందికి కంటి పరీక్షలుచేయాలనే లక్ష్యంతో ఇప్పటిదాకా 1,28,695 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లుతెలిపారు. వీరిలో కంటి అద్దాలు అవసరమైన 43,047 మందికి గాను 34,914 మందికికంటి అద్దాలు అందజేసినట్లు తెలిపారు. కంటి శుక్లాలు శస్త్రచికిత్సలు అవసరమైన 9,653మందిలో 50 శాతం వరకు శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు సిఎస్కు తెలిపారు.

## హస్తకళా శిక్షణా కేంద్రాలు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో నున్న బి.సి. మహిళలు ఆర్థిక ప్రగతి సాధించటానికి మండలాల వారీగా హస్తకళా శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం పరిశీలించాలని, అఖిలభారత బి.సి.వెల్ఫేర్ అసోసియన్ రాష్ట్ర మహిళా పరిచయ కమిటీ కన్వీనర్, ప్రవంక సంఘసేవకురాలు డాక్టర్ సీపాన.గుణవతి అన్నారు. రాష్ట్ర జౌళి శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని ఆమె గురువారం మీడియాకి తెలిపారు. హస్తకళా ఖండాల తయారీలో భాగంగా, కొబ్బరి పీచు,గోగునార వంటి సంబంధిత ఇతర వస్తువులతో తాళ్ళు,మేట్లు,నారసంచులు తయారీలో కూడా మహిళలకు శిక్షణనివ్వాలని ఆమె తెలిపారు.హస్తకళల ద్వారా మహిళలు తయారీ చేసిన వస్తువులను రాష్ట్రంలోనూ,దేశంలోనున్న అనేక నగరాల్లో ప్రదర్శనకు పెట్టి విక్రయిస్తే మంచి ఆదాయం సమకూరుతుందని డాక్టర్ గుణవతి ఆశాభావం వ్యక్తపరిచారు.రాష్ట్రప్రభుత్వం ఒక పథకం ప్రకారం హస్తకళాశిక్షణ నిర్వహించినట్లైతే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆమెఅభిప్రాయపడ్డారు.మహిళలు తయారీ చేసినవి కొన్ని ప్రజలకు నిత్యావసర వస్తువులుగా కూడా ఉపయోగవడతాయని ఆమె చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ దిశలో ఆలోచించి,మహిళా ఆర్థిక ప్రగతికి మరింటచేయూతనివ్వాలని డాక్టర్ గుణవతి కోరారు.

## పట్టాలు తప్పిన గూడ్స్.. విశాఖ-భువనేశ్వర్ రూట్‌లో రైళ్ల రాకపోకలకు అంతరాయం



పలాస, బ్రహ్మపుర: ప్రజాపాలన ప్రతినిధి: ఒడిశాలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. దీంతో విశాఖ–భువనేశ్వర్ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఒడిశాలోని ఛత్రపూర్–గంజాం రైల్వేస్టేషన్ల మధ్య గూడ్స్ రైలు ఇంజిన్ పట్టాలు తప్పినట్లు రైల్వే అధికారులు తెలిపారు..తూర్పు కోస్తా రైల్వే పరిధిలోని ఖుర్దా డివిజన్ సిబ్బంది పునరుద్ధరణ పనులు చేపట్టారు. గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో శ్రీకాకుళం రోడ్, పలాస, సోంపేట, ఇచ్ఛాపురంతో పాటు ఒడిశాలోని బ్రహ్మపుర, ఛత్రపూర్ స్టేషన్లలో పలు రైళ్లను నిలిపేశారు. సుమారు 2 గంటలుగా రైళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తిచేస్తున్నామని అధికారులు తెలిపారు.

## నంద్యాలలో ఏఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్లు సస్పెండ్..

నంద్యాల ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా..వన్ టౌన్ ఏఎస్సై హుస్సేన్, త్రీటౌన్ కానిస్టేబుళ్లు మాధవ్, కిశోర్.. టూటౌన్ కానిస్టేబుల్ రవిల పై సస్పెన్షన్ వేటు..భూకబ్జాదారులకు సహరించినందుకు నలుగురిపై వేటు..ఫోర్జరీ సంతకాలు, నకిలీ డాక్యుమెంట్లతో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలను కబ్జా చేసిన ముఠా..బాధితుల ఫిర్యాదుతో విచారణ జరిపించి చర్యలు తీసుకున్న నంద్యాల ఎస్పీ..

## కార్పొరేటర్ పూర్ణచంద్రరావు డివిజన్లో అనేక చోట్ల అభివృద్ధి చెందిన పనులు ప్రారంభించిన వెల్లంపల్లి





ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం. డివిజన్లో అనేక పనులకు అభివృద్ధి పరిచిన ఎమ్మెల్యేకు హారతులుతో స్వాగతం పలికిన స్థానిక మహిళలు.. కార్పొరేటర్ పూర్ణచందర్రావు 55వ డివిజన్ వించిపేటలో 61 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన రోడ్,ర్యాంపు,రామాలయం కళ్యాణ మండపం రెండో అంతస్తును గురువారం మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఈ డివిజన్ అభివృద్ధి కట్టుబడి వున్నాం అన్నారు.రామాలయ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి చేశామన్నారు.మెట్లు అన్ని ర్యాంపు లు కట్టామన్నారు.వాటర్ ట్యాంకు ని కూడా కట్టబోతున్నామన్నారు.అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.గతంలో ఎవరు చెయ్యలేనివిధంగా అభివృద్ధి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,స్థానిక కార్పొరేటర్ శిరంసెట్టి పూర్ణచంద్రరావు,కొనకళ్ళ విద్యాధర రావు, స్థానిక నాయకులు సలీం,నగేష్,సుభాని ఖాన్, నాహిద్.,రమేష్ రాజు,ఖాదర్,డేవిడ్,సల్మా సుల్తానా,వెంకట లక్ష్మి,ఎస్ రాజేష్,పల్లె బాబు,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడపగడపలో ఎమ్మెల్యే విష్ణు

**51,392 నిరుపేద కుటుంబాలకు ఇంటి పట్టాల పంపిణీకు సర్వం సిద్ధం**



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఒకటో డివిజన్లో లో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఉద్ధంటి సునీతతో కలిసి ఆయన పాల్గొన్నారు. వెంకటేశ్వర నగర్లో విస్తృతంగా పర్యటించి.. 324 గడపలను సందర్శించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అర్హులకు అవగాహన కల్పిస్తూ.. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంతకం చేసిన కరపత్రాలను అందజేశారు. నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబానికి కావలసిన కనీస సదుపాయాలన్నింటినీ ఈ ప్రభుత్వం సమకూర్చడం జరిగిందని మల్లాది విష్ణు తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు జరిగేలా, మెరుగైన జీవన ప్రమాణాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి గ్రీవెన్స్ స్వీకరించారు. వేసవి దృష్ట్యా తాగునీటి విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా.. చివరి గడప వరకు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. దెబ్బతిన్న రహదారికి ప్యాచ్ వర్కులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అలాగే ఎక్కడా లోఓల్టేజీ సమస్యలు రాకుండా చూడాలని విద్యుత్ సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ..పట్టాల పంపిణీకి సర్వం సిద్ధంలిసీఆర్డీఏ పరిధిలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీకి సర్వం సిద్ధమని మల్లాది విష్ణు అన్నారు. 51,392 నిరుపేద కుటుంబాలు పాల్గొనే ఈ కార్యక్రమంలో.. సెంట్రల్ నుంచి 7,211 లబ్ధిదారులు ఉన్నట్లు తెలిపారు. వీరిలో 1వ డివిజన్ కు సంబంధించి 1,238 కుటుంబాలు ఉన్నట్లు తెలియజేశారు. ఇప్పటికే లేఅవుట్లలో అన్ని ప్లాట్లకు నంబర్లు కేటాయించి మార్కింగ్ కూడా పూర్తిచేసినట్లు మల్లాది విష్ణు తెలిపారు. ఆర్ 5 జోన్ లో పేదలకు ఇళ్ల పట్టాలివ్వకుండా తెలుగుదేశం పార్టీ అనేక కుట్రలు పన్నిందని.. కానీ చివరకు ప్రభుత్వ నిర్ణయాన్ని న్యాయస్థానాలు సమర్థించడంతో శుక్రవారం ముఖ్యమంత్రి చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో , 29వ డివిజన్ కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, నాయకులు ఉద్ధంటి సురేష్, కొండా మహేశ్వర్ రెడ్డి, బండి వేణు, కనకరావు, మండాది వెంకట్రావు, నాగరాజు, కొలకలేటి రమణి, భాగ్యలక్ష్మి, వై.శ్రీనివాస్, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల నడుమ ఘనంగా పుట్టిన రోజు - షష్టిపూర్తి వేడుకలు

**విద్యార్థులకు విద్యా సామాగ్రి – అన్నదానం పంపిణీ**




హిందూపురం : ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణం త్యాగరాజనగర్ లోని మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాలలో కొనసాగుచున్న 25 సం. ఉచిత వేసవి బడి విద్యార్థుల మధ్య పట్టణ వాసులు గురువారం పుట్టిన రోజు – షష్ఠి పూర్తి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. పాఠశాల నిర్వాహకులు కె. మాళప్ప అధ్యక్షతన జరిగిన వేడుకలలో పురపాలక సంఘం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మెప్మా ఉద్యోగి సాధిక తన పుట్టిన రోజు వేడుకలు విద్యార్థుల మధ్య ఘనంగా జరుపు కొన్నారు. విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా మిఠాయిలు పంచి పెట్టి పెన్సిల్లు, షార్ప్ నర్లు, ఎరాజైర్లు పంపిణీ చేశారు. ఆ తర్వాత మునిసిపాలిటీ పరిధిలో గల విజయనగర్ కాలనివాసులు రామాంజినమ్మ – లక్ష్మినారాయణ స్వామి దంపతులు షష్ఠిపూర్తి వేడుకలు ఘనంగా జరిగాయి. వీరి చేతుల మీదుగా విద్యార్థులకు అన్నదానం చేశారు. అంతకు మునుపు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ గురువు శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు యోగాసనాలు చేయించి దీక్ష కంకణాలు కట్టి దీవించారు. వేడుకలు జరుపుకొన్న అతిథులకు పాఠశాల యాజమాన్యం దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షురాలు కె. సాయికళ, నాగిరెడ్డి, డ్రాయింగ్ శ్రీశైలం,డాన్స్ మంజునాథ్, అనితా లక్ష్మి , బి యస్ కుమారి,మమత పట్టణ వాసులు తదితరులు పాల్గోన్నారు.

## అధికారులు పర్యవేక్షణలో వాడపల్లి వెంకన్నస్వామి ఆలయ హుండీల ఆదాయం లెక్కింపు



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,ప్రజాపాలన ప్రతినిధి: ఆత్రేయపురం, వెంకన్న ఆలయంలోని హుండీల ఆదాయం లెక్కింపు మండలం పరిధిలోని వాడపల్లి గ్రామంలోని వేంకటేశ్వరస్వామివారి ఆలయ హుండీ ఆదాయాన్ని బుధవారం నాడు దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారులు పర్యవేక్షణలో లెక్కించారు 29 రోజులకు ఆలయ ప్రధాన హుండీల నుండి 40,49,004 రూపాయిలు. 14,30,666 రూపాయిలుఅన్న ప్రసాదం హుండీల ద్వారా మొత్తలు కలిసి 54,79,670 రూపాయిలు ఆదాయం వచ్చింది 12 గ్రాములు బంగారం, వెండి345 గ్రాములు వచ్చింది విఘ్నేశ్వరస్వామి వారి ఆలయ హుండీ ఆదాయం1,33,023 రూపాయిలు వచ్చిందని దేవస్థానం ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు ఈ కార్యక్రమంలో మందపల్లి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సింగం రాధ,పొడగట్లపల్లి ఉప్పలపాటి జానకమ్మ అన్నదాన సత్రం కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ, పలివెల శ్రీ ఉమా కొప్పేశ్వర స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. వి.ఎన్ ఎస్. వి. ప్రసాదరాజు,వాడపల్లి దేవస్థానం చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ కమిటీ సభ్యులు శనగల సత్యనారాయణ రాజు, మెర్ల వేంకటేశ్వరరావు, మన్యం భాను,అర్చకులు, గ్రామస్తులు,పోలీసులు,పత్రికా ప్రతినిధులు, ఆలయ సిబ్బంది కెనరా బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా డిఈవో రంగారెడ్డికి వినతి పత్రం



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి: జిల్లాలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు దోపిడీని అరికట్టాలని, ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యూరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు అక్రమ అక్రమ అడ్మిషన్ పాల్పడుతూ విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతూ ఎన్నికల ప్రచారానికి మించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రచారం నిర్వహిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గరికి వెళ్లి కల్లబొల్లి మాటలు చెప్పి టెక్నో ఈ టెక్నో, ఒలంపియాడ్. ఐఐటి పేర్లతో విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రులు రక్త మాంసాలు పీల్చే విధంగా ఫీజులు వసూలు చేస్తూ ఉన్నారన్నారు. కానీ స్థానికంగా ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కానీ విద్యాశాఖ అధికారులు కానీ పట్టించుకోకపోవడం కర్నూలు జిల్లాలో కొన్ని పాఠశాలలకైతే అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా అడ్మిషన్స్ చేసుకుంటూ అడ్మిషన్లు ఫీజులు పేరుతో వేలాది రూపాయలు నిలువు దోపిడీ చేస్తున్న కూడా అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చదువును కొనుక్కునే విధంగా ఉందని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమాలకు శ్రీకారం చుడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా కర్నూలు పట్టణం శివరాం,చంద్రశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై.శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల కళ్యాణం



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ: షష్టి సందర్భంగా(ప్రతి నెలా షష్టి జరుపు) దేవస్థానం నందు ఆలయ అర్చకులుచే శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈ వో. దర్భముళ్ల భ్రమరాంబ , సభ్యులు కట్టా సత్తయ్య. పాల్గొన్నారు.షష్టి సందర్భంగా భక్తులు సుబ్రమణ్య స్వామి వారి కల్యాణంలో విశేషముగా పాల్గొని తిలకించారు..

## పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ జయరాం



నందిగామ ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ పరిధిలో 13వ వార్డు నందు ది.25-05-2023 వ తేదీన గురువారం రోజున మున్సిపల్ కమిషనర్ జయరాం పర్యటించారు. ప్రధాన రక్షిత మంచినీటి కేంద్రాలు పరిశీలించారు. రక్షిత మంచినీటి సరఫరా వద్ద ఇంజినీరింగ్ సిబ్బంది చేత క్లోరిన్ టెస్ట్ నినిర్వహించారు. అక్కడ మంచినీరు విడుదల అయ్యే సమయాల రికార్డులను పరిశీలించారు. మంచినీరు అందని ప్రాంతాలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు అపార్ట్ మెంట్ ఫ్లాట్ల వద్ద తడి-పొడి చెత్త సేకరణ చేయాలని దీని కోసం సచివాలయ సిబ్బంది వార్డులో ప్రజలందిరికి అవగాహనా కల్పించాలని సూచించారు. డ్రెయిన్లు పూడికలను ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమములో వార్డు ఇంచార్జ్ గద్దె రమేష్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రోటరీ జిల్లా గవర్నర్ జంగారెడ్డిగూడెం రాక



ఏలూరు,ప్రజాపాలన ప్రతినిధి: రోటరీ జిల్లా 3020 గవర్నర్ విశ్వనాధం భాస్కరరాం అధికారిక పర్యటనలో భాగంగా నేడు( మే 26) శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి ఆరు గంటల వరకూ జంగారెడ్డిగూడెంలోని శ్రీ వల్లూరి సీతారామలింగేశ్వరరావు రోటరీ కమ్యూనిటీ హాల్ లో రోటరీ జంగారెడ్డిగూడెం నిర్వహణలో జరిగే పురస్కారప్రదానం,పాత్రికేయ సమావేశం,క్లబ్ అసెంబ్లీ,యువజనోత్సవాల బహుమతి ప్రధానంతో పాటు పలు సేవా కార్యక్రమాలలో పాల్గొననున్నారని రోటరీ జంగారెడ్డిగూడెం అధ్యక్షులు దాకారపు కృష్ణ తెలిపారు. కార్యదర్శి వూడా రాంగోపాల్(గోపీ) తో కూడిన 22-23 కార్యవర్గం ఈ మేరకు ఏర్పాట్లు పూర్తిచేసిందని,ఇటీవల వాయిదా పడిన పర్యటన నేడు జరుగుతుందని దాకారపు కృష్ణ ప్రకటించారు. కాగా 15 మంది వివిధ రంగాలలో సమాజానికి విశేష సేవలు అందిస్తున్న వారికి రోటరీ ఓకేషనల్ ఎక్సలెన్సీ పురస్కారాలు గవర్నర్ చేతుల మీదుగా ఈ సమావేశంలో అందజేయనున్నట్టు రోటరీ ప్రతినిధులు తెలిపారు.

## ఉపాధి కూలీలకు చలివేంద్రం ఏర్పాట్లు..

**ఎండ ఎక్కువగా ఉన్నందున కూలీలు పలు జాగ్రత్తలు తీసుకోవాలి..:ప్రభుత్వ విప్ చిర్ల**



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,రావులపాలెం,ప్రజాపాలన ప్రతినిధి: ఆత్రేయపురం,ఉపాధిహామీ కూలీలకు చలివేంద్రం ఏర్పాటు మండలం పరిధిలోని పులిదిండి రేవులో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్న కూలీలకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏపీ ప్రభుత్వ చిర్ల జగ్గిరెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి కూలీలు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు తరుచు మంచినీరు మజ్జిగను సేవించడం ఉత్తమం అన్నారు.రావులపాలెం మండలంలోని వేదిరేశ్వరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను గ్రామ పంచాయతీ సర్పంచ్ బొక్కా కరణాకరం, మాజీ వైస్ ఎంపీపీ దండు వెంకట సుబ్రహ్మణ్యవర్మ,పరిశీలించి ఉపాధిహామీ కూలీలకు చలివేంద్ర ఏర్పాటు చేసి మజ్జిగను పంపిణీ చేశారు.

# సినిమా షో

## “విరూపాక్ష” లో ఆ మార్పు చేసింది సుకుమారే: డైరెక్టర్ కార్తీక్ దండు!



టాలీవుడ్ యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్, హీరోయిన్ సంయుక్త మీనన్ ప్రధాన పాత్రల్లో నటించిన యాక్షన్ థ్రిల్లర్ విరూపాక్ష. ఈ చిత్రం థియేటర్లలో విడుదల అయ్యి ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద సాలిడ్ వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం. తాజాగా ఈ చిత్రం కి సంబంధించిన మెయిన్ ఎలిమెంట్ విషయం లో డైరెక్టర్ కార్తీక్ దండు కీలక వ్యాఖ్యలు చేశారు. తను రాసుకున్న కథ ప్రకారం, యాంకర్ శ్యామల (పార్వతి) నెగటివ్ పాత్ర చేయాల్సి ఉంది. అయితే స్క్రీన్ ప్లే ను మార్చి, చివరకు సంయుక్త మీనన్ ను విలన్ గా చేసింది సుకుమార్ అంటూ చెప్పుకొచ్చారు. డైరెక్టర్ చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ లు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్ నాథ్ సంగీతం అందించగా, సునీల్, బ్రహ్మాజీ, రాజీవ్ కనకాల, అజయ్, రవి కృష్ణ లు కీలక పాత్రల్లో నటించారు.

## అర్ధరాత్రి నడిరోడ్డుపై కొరటాల అనిరుద్!



జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో దేవరా సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో హై వోల్టేజ్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుంది. సైఫ్ అలీ ఖాన్ ప్రతి నాయకుడి పాత్రలో కనిపించబోతున్నారు. స్టార్ కాస్టింగ్ తోనే ఈ చిత్రాన్ని కొరటాల శివ సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరిస్తున్నారు. రీసెంట్ గా జూనియర్ ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఆవిష్కరించి సినిమాపై ఎక్స్పెక్టేషన్స్ అమాంతం పెంచేశారు. ఇదిలా ఉంటే కోలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీకి సంబంధించిన సాంగ్స్ సిట్టింగ్స్ జరిగినట్లు టాక్ వినిపిస్తోంది. తాజా గా కొరటాల శివ అనిరుద్ కి సంబంధించిన ఒక వీడియో ఇప్పుడు ఎన్టీఆర్ ఫ్యాన్స్ క్లబ్ ట్విట్టర్ ప్రొఫైల్ ద్వారా సర్క్యులేట్ అవుతుంది. ఉదయం రెండు గంటల సమయంలో కొరటాల శివ అనిరుద్ జూనియర్ ఎన్టీఆర్ ఇంటి ముందు కారు పక్కన నిలబడి ఏదో పిచ్చా పార్టీ చర్చించుకుంటూ ఉన్నారు. ఎవరో ఈ వీడియోని క్యాప్చర్ చేసి సోషల్ మీడియాలో పెట్టారు. ఇప్పుడు ఆ వీడియో కాస్త వైరల్ అవుతుంది. ఏకంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ క్లబ్ ట్విట్టర్ ప్రొఫైల్ ద్వారానే ఈ వీడియో సోషల్ మీడియాలో షేర్ కావడం విశేషం. జూనియర్ ఎన్టీఆర్ తో దేవరా సినిమాకి సంబంధించిన మ్యూజిక్ సిట్టింగ్ లో భాగంగా అనిరుద్ కొరటాల శివ ఆ సమయంలో తారక్ ఇంటి ముందు ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తున్న మాట. ఈ మూవీ కోసం పెట్టిన దేవరా టైటిల్ అయితే సినిమాపై అంచనాలు పెంచే విధంగానే ఉంది. మరి దానికి తగ్గట్లుగా సాంగ్స్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ఏ మేరకు అనిరుద్ అందించి ప్రేక్షకులని మెప్పిస్తారు అనేది వేచి చూడాలి. తమిళంలో మోస్ట్ సక్సెస్ ఫుల్ మ్యూజిక్ డైరెక్టర్ గా ఉన్న అనిరుద్ తెలుగులో చేసిన రెండు సినిమాలు పెద్దగా హిట్ కాలేదు. అయితే ఈ మూవీపైన మాత్రం గట్టిగా ఎఫెర్ట్ పెట్టి వర్క్ చేస్తున్నారనే మాట వినిపిస్తోంది.

## "హిడింబ" కోసం సుప్రీమ్ హీరో.!

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అశ్విన్ బాబు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ యాక్షన్ చిత్రం “హిడింబ”. దర్శకుడు అనీల్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో నందిత శ్వేతా అయితే హీరోయిన్ గా నటిస్తుంది. మరి ఈ సినిమా కోసం అశ్విన్ బాబు మాస్ మేకోవర్ లోకి మారగా ఇప్పటివరకు వచ్చిన పలు పోస్టర్ లు గ్లింప్స్ లు మంచి హైప్ అయితే రేపాయి. ఇక ఇపుడు మేకర్స్ ఫైనల్ గా అయితే ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ ని రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ సినిమా ట్రైలర్ ని రీసెంట్ గా “విరూపాక్ష” తో సెన్సేషనల్ హిట్ అందుకున్న మెగా సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ చేత రిలీజ్ చేయించడానికి మేకర్స్ ఫిక్స్ చేశారు. మరి ఈ ట్రైలర్ ని అయితే రేపు ఈ మే 26 న ఆర్ కె సినీప్లెక్స్ స్క్రీన్ 1 లో అయితే సాయంత్రం 7 గంటల 2 నిమిషాలకి లాంచ్ చేయనున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ మాస్ థ్రిల్లర్ ట్రైలర్ ఎలా ఉంటుందో చూడాలి.




## ఆదిపురుష్ సెంకడ్ సింగిల్.. ఐడియా అదిరింది..!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం ఆదిపురుష్. ఈ సినిమాలో ప్రభాస్ రామ్ముడుగా కనిపించనున్నాడు. ఈ సినిమా కోసం ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో కాలంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎప్పుడెప్పుడు తమ హీరోని తెరపై చూద్దామా అని ఆశపడుతున్నారు. సినిమా విడుదలయ్యేలోపు ఫ్యాన్స్ ని సంతోష పెట్టడానికి ట్రెలర్పాటలు విడుదల చేస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ ఆకట్టుకుంది. ఆ తర్వాత ప్రముఖ లిరిసిస్ట్ రామ జోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన ‘జై శ్రీరామ్ జై శ్రీరామ్ రాజా రామ్’ పాట కూడా సంగీత ప్రియులను ఆకట్టుకుంది త్వరోలనే ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అయితే ఈ రెండో పాట విడుదల కోసం మంచి ప్లాన్ రెడీ చేశారు. ఆ ప్లాన్ వర్కౌట్ అయితే మూవీకన్నా ముందు పాటే హైలెట్ అయ్యే అవకాశం ఉంది. ఇంతకీ ఏం చేస్తున్నారంటే దేశ వ్యాప్తంగా ఉన్న 70కి పైగా రేడియో స్టేషన్లు జాతీయ న్యూస్ ఛానెళ్లు అవుట్డోర్ యూట్యూబ్ మ్యూజిక్ స్ట్రీమింగ్ ప్లాట్ఫారమ్ సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లు టికెట్ బుకింగ్ ప్లాట్ఫారమ్లు సినిమా ఛానెళ్లతో పాటు మూవీ థియేటర్లతో ఈ పాటను ప్రదర్శించేందుకు మేకర్స్ ప్లాన్ చేశారు. ప్రేక్షకుల్లోకి చాలా తొందరగా పాట తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో ఇలా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. కాగా ఈ పాట ‘రామ్ సియా రామ్’ అంటూ సాగతుందట. మే 29 మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేస్తున్నారు. ఇంత భారీ మొత్తంలో ప్లాన్ చేసి మరీ విడుదల చేస్తున్న ఈ పాట ఎంత వరకు ఆకట్టకుంటుందో చూడాలి. ఇక ఈ పాట హిందీ తెలుగు తమిళం కన్నడ మలయాళ భాషల్లో విడుదల కానుందిఇదిలా ఉండగా ఆదిపురుష్ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. మొదట మూవీ టీజర్ చూసినప్పుడు విమర్శలు ఎదురైనా ఆ తర్వాత ట్రైలర్ చూసి అందరూ షాకయ్యారు. అందరినీ విపరీతంగా ఆకట్టుకుంటుంది. మూవీలో మ్యూజిక్ పాటలు సినిమాకి ప్రధాన ఆకర్షణ అవుతాయని చిత్ర బృందం నమ్ముతోంది. ఇందులో ప్రభాస్ రాముడు కాగా సీతగా కృతిసనన్ రావణాసురుడిగా సైఫ్ అలీఖాన్ నటిస్తున్నారు.

## ప్రొడ్యూసర్ గా చరణ్ మరో ఇంట్రెస్టింగ్ స్టెప్.!



మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం మావెరిక్ దర్శకుడు శంకర్ తో “గేమ్ చేంజర్” అనే పాన్ ఇండియా సినిమా చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఇలా సినిమాలతో పాటుగా చరణ్ ప్రొడ్యూసర్ గా కూడా తన బ్యానర్ కొణిదెల ప్రొడక్షన్ నుంచి పలు భారీ చిత్రాలు తాను నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే. మరి చరణ్ అయితే ఇప్పుడు నిర్మాత గా చరణ్ ఇంట్రెస్టింగ్ స్టెప్ తీసుకున్నట్టుగా తెలుస్తోంది. చరణ్ అయితే యూవీ క్రియేషన్స్ ప్రొడ్యూసర్ విక్రమ్ రెడ్డి తో టై అప్ అయ్యి ఓ కొత్త ప్రొడక్షన్ హౌస్ ని స్టార్ట్ చేయనున్నారట. మరి ఈ ప్రొడక్షన్ హౌస్ నుంచి మెయిన్ గా యంగ్ టాలెంట్ నుంచి అయితే సరికొత్త సినిమాలు నిర్మాణం వహించనున్నట్టుగా తెలుస్తోంది. అలాగే కంటెంట్ బట్టి పలు భారీ చిత్రాలు కూడా వస్తాయని తెలుస్తోంది. మరి ఈ సరికొత్త ప్రొడక్షన్ హౌస్ పై మరిన్ని డీటెయిల్స్ రావాల్సి ఉంది.




## నందమూరి ఫ్యామిలీ నుండి కొత్త హీరోతో ‘ఎన్టీఆర్’ బయోపిక్



దగ్గుబాటి అభిరామ్ ను హీరోగా పరిచయం చేస్తూ దర్శకుడు తేజ రూపొందించిన ‘అహింస’ సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. వచ్చే వారంలో విడుదల అవ్వబోతున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా తేజ ఇటీవల పలు మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇస్తూ వస్తున్నారు. తాజాగా ఒక ఇంట ర్వ్యూలో తేజ మాట్లాడుతూ తాను గతంలో ఎన్టీఆర్ బయోపిక్ ను చేసే అవకాశం దక్కగా వదిలేసుకున్నం దుకు ఫీల్ అవుతున్నట్లుగా పేర్కొన్నాడు. అంతే కాకుండా ఎన్టీఆర్ వంటి గొప్ప వ్యక్తి జీవితాన్ని కచ్చితంగా ప్రేక్షకుల ముందుకు తన పద్దతిలో తీసుకు వస్తాను అంటూ మరోసారి గట్టిగా చెప్పాడు. అయిదు సంవత్సరాల క్రితం బాలకృష్ణ హీరోగా తేజ దర్శకత్వంలో ‘ఎన్టీఆర్’ బయోపిక్ కు సంబంధించిన ప్రకటన వచ్చింది. కానీ కొన్ని కారణాల వల్ల ఆ సినిమా క్యాన్సిల్ అయ్యింది. ఆ విషయమై తేజ మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు 70 సినిమాలను ఏదో కారణంగా తిరస్కరిస్తూ వచ్చాను. బాలయ్య తో సినిమా క్యాన్సల్ అవ్వడంపై పెద్దగా బాధ లేదు కానీ ఎన్టీఆర్ బయోపిక్ వదు లుకోవడం బాధను కలిగించింది. అప్పుడు మిస్ అయిన ఎన్టీఆర్ బయోపిక్ ను తాను భవిష్యత్తులో తీస్తానంటూ పేర్కొన్నాడు. సినిమా రూపంలో కాకుండా సిరీస్ రూపంలో బయోపిక్ ను తీసుకు వస్తానంటూ ప్రకటించారు. తాను తీయాలను కుంటున్న సిరీస్ లో ఎన్టీఆర్ పాత్ర కోసం నందమూరి హరికృష్ణ మన వడు అయిన ఎన్టీఆర్ ని నటింపజే యాలని భావిస్తున్న ట్లుగా చెప్పుకొచ్చాడు. హరికృష్ణ మనవడి పేరు కూడా ఎన్టీఆర్. అత డిని ఎన్టీఆర్ బయోపిక్ తో నటుడిగా పరిచయం చేయాలని తేజ ప్రయ త్నాలు చేస్తు న్నాడట. అది ఎంతవరకు సాధ్యం అవ్వబోతుంది అనేది చూడాలి.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com